بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: 9

సంచిక : 41-45

వార్షిక చందా 600/-రూ॥

10 అక్టోబర్ - 07 నవంబర్ 2024 క్రీ, శ. 10 ఇఖా - 07నబువ్వత్ 1403 హి, శ. 06 రబీఉస్సాని - 05 జమాదిఉల్ అవ్వల్ 1446 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَاۤ اِنَّکَ تَعۡلَمُ مَا نُخۡفِیۡ وَمَا نُعۡلِنُ ؕ وَمَا یَخۡفٰی عَلَی اللّٰہِ مِنۡ شَیۡءٍ فِی الۡاَرۡضِ وَلَا فِی السَّمَآءِ ○

**అనువాదం:** ఓమా ప్రభువు! మేము దాచునదంతయు, మేము బహిర్గతం చేయునదంతయు నీవు ఎరుగుదువు. నిశ్చయముగా భూమిలో గాని, ఆకాశంలో గాని అల్లాహ్‌తో ఏదియును దాగి ఉండ లేదు.

( ఇబ్రాహీం: 39)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ్జ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహ్ల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!, అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇన్ని దూషణలను, ఇంతటి వ్యతిరేకతను, ఇన్ని అల్లరులు, అలజడులను, చివరికి నన్ను చంపాలనే ఫత్వాలను, నాపై మోపబడిన నేరారోపణలను, ఇన్ని కష్టాలను, ఇన్ని ఇబ్బందులను భరించవలసిన అవసరం నాకు ఎందుకు ఉంటుంది? మీరే చెప్పండి.**

## హ్జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

ఒకవేళ నేను అల్లాహ్ వైపు నుండి అవతరించనిచో, అతడే నన్ను అవతారుడిగా ప్రకటించనిచో , ఇన్ని దూషణలను, ఇంతటి వ్యతిరేకతను, ఇన్ని అల్లరులు, అలజడులను, చివరికి నన్ను చంపాలనే ఫత్వాలను, నాపై మోపబడిన నేరారోపణలను, ఇన్ని కష్టాలను, ఇన్ని ఇబ్బందులను భరించవలసిన అవసరం నాకు ఎందుకు ఉంటుంది? మీరే చెప్పండి. వినలేని తిట్లతో నిండిన ఉత్తరాలను పంపిస్తుంటారు, రకరకాల చెడ్డ పేర్లతో ప్రకటనలు చేస్తుంటారు. ఇలాంటి వాటిని ఎవరు కూడ ఎన్నడు భరించలేరు. కావున నేను సత్యము పలుకుచున్నాను. ఇది నా ఆధీనంలో ఉన్న అంశం కాదు. అల్లాహ్ తాలా కోరుకొనునది చేయుగల సమర్థుడు. నిజానికి అతడే ఈ పరంపరకు పునాది వేశాడు, అతడే గుండె ధైర్యాన్ని ఇచ్చాడు. కావున ఈ కష్టాలు, ఈ ఇబ్బందులకు నా దృష్టిలో ఎలాంటి ప్రాధాన్యత లేదు. వీరు ఎవరిని దూషిస్తున్నారనే విషయం కూడ నాకు సరిగ్గా తెలియదం లేదు. ఇంతటి వైభవం, కీర్తి ప్రతిష్టలు, సుస్థిరత ఒక మోసగాడికి ఎక్కడైనా దక్కుతాయా? మీరే స్వయముగా ఆలోచించి చెప్పండి. ఒక మోసకారుడికి ఇంతటి ధైర్య సాహసాలు ఉంటాయని నేను మాత్రం ఎన్నడు విశ్వసించను. ఒక వ్యక్తి హత్య చేస్తాడు. నిజాయితి పరుడు అతనిపై ఆరోపణలు చేస్తాడు. చివరికి అతడే న్యాయస్థానము ముందుకు వెళ్ళి తన తప్పును అంగీకరిస్తాడు. దీనిలోని అంతర్యమేమనగా ఒక నిజాయితి పరుడికి ఉండేటు వంటి ధైర్యం మోసగాడికి ఉండదు. అబద్ధం మానవున్ని పిరికి వాడిని మరియు బలహీనుడిని చేస్తుంది. అందుకే అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో **ఫజ్తనిబు ర్రిజ్స మినల్ అవ్సాని వజ్తనిబూ ఖౌల జ్జూరి** (హజ్జ్ 31) అని తెలిపాడు.

కావున ప్రతి మానవుడు వాగ్దాత యొక్క పటిష్ట విశ్వాసంను మరియు నిలకడతత్వంను తప్పకుండా చూడవలెను. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 35, ప్రచురణ ఖాదియాన్ 2018)**

**మేకతో పాటు తన మనోవాంచలను కూడ ఖుర్బాని చేయునట్టి వ్యక్తిని సద్భావన పరులు కూడ గౌరవిస్తుంటారు. కాని ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు అని కేవలం మేకను మాత్రమే ఖుర్బాని చేస్తే సరిపోతుందని భావించే వ్యక్తి ఎలాంటి గౌరవానికి అర్హుడు కాలేదు.**

**(40 వ సంచిక తరువాత)**

ఇక రెండవ అంశానికి వచ్చినచో మానవుడు ఏ విషయాన్ని అయితే చిత్రకళా రూపంలో అంగీకరిస్తాడో దానిని అతడు ఆచరణాత్మకముగా కూడ ఆచరించి చూపాలి. ఎందుకనగా, కేవలం వాస్తవ రహితమైన అనుసరణ వలన ఎలాంటి గౌరవ మర్యాదలు లభించవు. సద్భావన పరులు చివరికి సినిమా వారిని ఎందుకు అయిష్ట పడుతారు?. ఎందుకనగా సినిమాలో నాయకుడి పాత్ర పోషించే వ్యక్తి వాస్తవంగా సమాజ పరమైన నాయకుడు అయి ఉండడు. కాని నిజమైన నాయకుడి ని ప్రజలు తప్పకుండా గౌరవిస్తారు. సినిమాలో నాయకుడి పాత్ర పోషించే వ్యక్తి నిజ జీవితంలో కూడ నాయకత్వపు లక్ష్య సాధనకు కృషి చేసినచో ఆ కృషిని ఎవరు చెడుగా భావించరు. వాస్తవమేమనగా, కేవలం అనుసరణ అనునది ఎలాంటి గౌరవ మర్యాదలను కల్పించదు. కావున మేకతో పాటు తన మనోవాంచలను కూడ ఖుర్బాని చేయునట్టి వ్యక్తిని సద్భావన పరులు కూడ గౌరవిస్తుంటారు. కాని ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు అని కేవలం మేకను మాత్రమే ఖుర్బాని చేస్తే సరిపోతుందని భావించే వ్యక్తి ఎలాంటి గౌరవానికి అర్హుడు కాలేదు. ఒకవేళ ఇంకా ఆలోచించి చూసినచో తెలియున దేమనగా, ప్రతి రోజు జంతువులను కోసే అలవాటు ఉన్నటు వంటి కసాయిలు కాకుండా ఇతర వ్యక్తులు జంతువులను ఖుర్బాని ఇస్తుండగా చూసినచో అట్టి ఖుర్బాని ప్రభావం వారిపై చాలా లోతుగా పడుతుంది. వారి ఆలోచనలలో ఒక నూతన ఉత్సాహం ఉద్భవిస్తుంది. ఇలాంటి ప్రభావాల వలనే చివరికి కొన్ని జాతుల వారు ఖుర్బానిని కూడ జీవహింసగా భావించసాగారు. వారి ఇట్టి నడవడిక వారి బలహీనతను సూచిస్తుంది. ఖుర్బాని ప్రభావం తప్పకుండా మానవ స్వభావంపై పడుతుందనుటలో ఎలాంటి అనుమానం లేదు. ఈ ప్రభావాన్ని ఉద్భవింపజేయుటకే ఖుర్బానిని ఆరాధనలో చేర్చడం జరిగింది. ఒక విధముగా చూసినచో ఈ ఖుర్బాని ద్వార ప్రతి మానవుడు ప్రకటించు విషయ మేమనగా, నా కంటే తక్కువ స్థాయి గల ఈ జంతువు ఏ విధముగానైతే నా కోసం ఖుర్బాని చేయబడుతుందో, అదే విధముగా నేను కూడ నా కంటే గొప్ప ఉన్నత ఆశయ సాధనాల కోసం ఒకవేళ నా ప్రాణాలను అర్పించవలసి వచ్చినచో అందుకు నేను ఎంతో సంతోషముగా నా ప్రాణాలను అర్పిస్తాను అని అంగీకరించడం. ఖుర్బాని యొక్క ఈ అంతర్యమును అర్థం చేసుకొని ఖుర్బాని చేయునట్టి వ్యక్తిపై ఖుర్బాని ఎంతటి బలమైన ప్రభావంను చూపుతుందో ఇప్పుడు ఆలోచించి చెప్పండి!. అదే విధముగా అతని సృష్టి కర్త నుండి అతనిపై విధించబడిన తన బాధ్యతను, అతడు ఇంకా ఎంతబాగా గుర్తుంచుకుంటాడో. ఆ ఖుర్బాని జ్ఞాపకం ఎల్లప్పుడు అతని మనస్సులో స్థిరముగా ఉంటుంది. అతని మనస్సు ఎల్లప్పుడు అతనికి ఆ విషయాన్ని గుర్తుచేస్తూనే ఉంటుంది. అనగా నీవు నీ చేతులతో మేకను ఖుర్బాని చేసి, తక్కువ స్థాయి గల ప్రతిదీ ఉన్నత స్థాయికోసం అంకితమై పోతుందని అంగీకరించావు. కావున నీవు కూడ సత్యమును స్థాపించడం కోసం లేదా మానవ జాతి సమస్యలను దూరం చేయడం కోసం ఇలాంటి త్యాగాలను సమర్పించుటకు సిద్ధముగా ఉండాలి. ఈ అంశాన్నే అల్లాహ్ తాలా ఈ సూక్తితో తెలియపర్చినాడు. అనగా అల్లాహ్ తాలాకు మీరు చేసిన ఖుర్బానిల మాంసం కాని, రక్తం గాని చేరవు. కాని దైవభీతిని దృష్టియందుంచుకొని మీరు చేసిన ఖుర్బాని సంకల్పములే అల్లాహ్‌కు చేరుతాయి.

**(7వ పేజిలో చదువుము)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హ్జ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్హు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఒక ఒంటెను బదులుగా తీసుకున్నారు. ఒంటె యజమాని హుజూర్ (స) వద్దకు వచ్చాడు. హుజూర్ (స)ను ఒంటెను తిరిగి ఇవ్వమని అడిగాడు. అందుకు అనుచరులు అతనితో (కొంత కఠినముగా) మాట్లాడినారు. అప్పుడు హుజూర్ (స) " అప్పు ఇచ్చినవారు అలాగే మాట్లాడుతుంటారు. " అని అన్నారు. ఆ తరువాత హుజూర్ (స) అతడు ఇచ్చిన ఒంటెకు బదులుగా ఎక్కువ వయస్సు గల ఒంటెను తిరిగి ఇచ్చారు. ఆపై " అప్పును సకాలంలో తిరిగి చెల్లించిన వారే మీలో ఉత్తములు" అని తెలిపారు.

■ హ్జ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. వారు ఒకసారి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణించారు. ఆ సమయంలో వారు హ్జ్రత్ ఉమర్ రజి ఒంటెపై స్వారి చేస్తున్నారు. అది వేగంగా ప్రయాణిస్తుంది. ఈ క్రమంలో ఆ ఒంటె దైవ ప్రవక్త (స) ఒంటె కన్న వేగంగా ప్రయాణించ సాగింది. ఆ సమయంలో వారి తండ్రి " ఓ అబ్దుల్లాహ్ ! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందుగా ప్రయాణించవద్దు" అని మందలించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ ఉమర్ రజితో "ఆ ఒంటెను నాకు అమ్మివేయండి " అని అడిగారు. అందుకు హ్జ్రత్ ఉమర్ రజి "హుజూర్ ఈ ఒంటె మీరు ఇచ్చినదే" అని సమాధానం ఇచ్చారు. మొత్తానికి హుజూర్ (స) ఆ ఒంటెను కొనుగోలు చేశారు. ఆ తరువాత "ఓ అబ్దుల్లాహ్! ఇప్పుడు ఈ ఒంటె నీదే. దీనితో నీవు ఏ పనిని అయినా చేయించుకోవచ్చును " అని హుజూర్ (స) అన్నారు.

**ఈ సంచికలో...**


**(1) 24 మే 2024 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 31 మే 2024 నాటి జుమా ప్రసంగం ...... పేజి 8లో.**



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును మనకు కల్పించి అల్లాహ్ తాలా మనకు గొప్ప ఉపకారంను చేశాడు. వారి (అ) ద్వారనే ఇస్లాం పునరుద్ధరణ కార్యక్రమము కొనసాగుతుందని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు. అల్లాహ్ తాలా వాగ్దానాల ప్రకారం మరియు ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలోనే వారు (అ) అల్లాహ్ తాలా వైపు నుండి అవతరింపబడ్డారు.

మొత్తానికి మనం చాలా అదృష్టవంతులము. ఎందుకనగా మనం ఈ భవిష్యవాణి పూర్తి కావడాన్ని చూస్తున్నాము. ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియశిష్యుని జమాఅత్‌తో వాస్తవముగా అనుసంధానమై ఉన్నవారే అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలకు వారసులు అవుతారు. ఇన్షా అల్లాహ్.

ఈ వాగ్దానాలు హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ద్వారా కొన్ని పూర్తి గావించబడ్డాయి. మరికొన్ని పూర్తి గావించబడుతున్నాయి. మిగిలినవి రాబోవు కాలంలో పూర్తి గావించబడుతుండగా ప్రజలు చూస్తుంటారు.

బుకీనాఫాసూ ఆఫ్రీకా ఖండానికి చెందిన ఒక దేశం. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. మా గ్రామంలో మొదటిసారి ఎం.టి.ఏ చానల్‌ను ప్రారంభించి నప్పుడు ఇక్కడి ప్రజలు మొదటి సారిగా వర్తమాన ఖలీఫాగారిని చూశారు. ప్రజల ముఖములు సంతోషముతో వెలుగొందాయి. కన్నుల వెంట ఆనంద భాష్పాలు వచ్చాయి. కొన్ని రోజుల తరువాత అక్కడి నుండి ఒక బృంధం వచ్చింది. ఎం.టి.ఏ కు కృతజ్ఞతలు తెల్పింది.

మరల బెల్జియం అమీర్ సాహెబ్ గారు ఇలా వ్రాసారు. మరాకిష్‌కు చెందిన ఒక మిత్రుడు ముస్తఫా గారు ఉన్నారు. వారు అహ్మదియ్యత్‌ను గూర్చి చాలా అధ్యాయణం చేసిన తరువాత అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు ఇలా తెలిపారు. నేను బాల్యం నుండే చాలా మంది ఉలమాల మధ్య జీవితాన్ని గడిపాను. కాని ఖలీఫా గారి జుమా ప్రసంగాలు ఖుర్ఆన్ కరీం విశ్లేషణలతో కూడినవే గాకుండా అవి మానవున్ని అల్లాహ్ తాలాకు దగ్గరగా చేయునట్లుగా ఉన్నాయి.

మొత్తానికి ఈ కొన్ని ఘటణలను నేను మీ ముందు ప్రస్తావించాను. వీటి ద్వారా హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పలికిన పదాలకు దేవుని సహాయం ఉన్నదని బహిర్గతమవుతుంది. అనగా ద్వితీయ శక్తిని కొనసాగిస్తానని మరియు దానికి సహాయ సహకారములు అందిస్తానని, ఖిలాఫత్ ద్వారనే ఇస్లాం విజయం తథ్యమని అల్లాహ్ తాలా వాగ్దానం చేసి ఉన్నాడు. అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రజలు మనస్సులను జమాఅత్‌వైపు మళ్ళిస్తున్నాడు.

నమాజ్ తరువాత నేను ఇద్దరి పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను. వారిలో ఒకరిది చౌద్రీ ముహమ్మద్ ఇద్రీస్ నస్రుల్లాహ్ ఖాన్ గారిది. వీరు ప్రస్తుతం కెనడాలో నివాసం ఉంటున్నారు. 90 సంవత్సరాల వయసుసలో వీరు మృతి చెందారు. రెండవ ప్రస్తావన గౌ॥ కుమార్ ఇద్రీస్ సాహెబ్ కరాచీ గారిది. వీరు చౌద్రీ అజీజ్ అహ్మద్ బాజ్వా గారి కుమారుడు. 90 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 మే 2024, (24 హి॥జ్రత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు భాగ్యమును మనకు కల్పించి అల్లాహ్ తాలా మనకు గొప్ప ఉపకారంను చేశాడు. వారి (అ) ద్వారనే ఇస్లాం పునరుద్ధరణ కార్యక్రమము కొనసాగుతుందని అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు. అల్లాహ్ తాలా వాగ్దానాల ప్రకారం మరియు ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలోనే వారు (అ) అల్లాహ్ తాలా వైపు నుండి అవతరింపబడ్డారు. అదే విధముగా అల్లాహ్ తాలా వాగ్దానాల ప్రకారంగా మరియు ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారముగానే హుజూర్ (అ) ప్రారంభించిన ఈ జమాఅత్‌లో ఖిలాఫత్ పరంపర కొనసాగుతుంది. ఇది అల్లాహ్ తాలా వాగ్దానాలు మరియు ఆఁ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు పూర్తి గావించబడిన నిదర్శనాలు. అందుకే మనము ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తముగా జమాఅత్ వ్యాపించిన ప్రాంతాలన్నింటిలో మే 27వ తేదిన ఖిలాఫత్ దినోత్సవంగా జరుపుకుంటాము.

మే 26వ తేదిన హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మృతి చెందారు. మే 27వ తేదిన అల్లాహ్‌తాలా వాగ్దానాల ప్రకారం జమాఅత్ సభ్యులు హ॥జ్రత్ మౌలానా హకీం నూరొద్దీన్ రజి గారిని మసీహ్ మౌవూద్ (అ) గారి మొదటి ఖలీఫాగా ఎన్నుకొని వారి రజి చేతిలో హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి కార్యనిర్వాహణ బాధ్యతలను కొనసాగిస్తామని వాగ్దానం మరియు బైఅత్ చేశారు. ఆ తరువాత ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి గారు మృతి చెందిన తరువాత హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి చేతిపై జమాఅత్ సభ్యులందరు ఏకమైనారు. కొంతమంది వలన అంతర్గత విభేదాలు మరియు ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికి అల్లాహ్ తాలా సహాయ సహకారాల దృశ్యాలను మనం వీక్షించాము. అలా వారి (రజి) ఖిలాఫత్ సుమారు 52 సంవత్సరాల పాటు కొనసాగింది. ఆ కాలంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఎంతో విస్తారముగా అభివృద్ధి చెందడాన్ని మనం చూశాము. మరల హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు మృతి చెందిన తరువాత ఖిలాఫతే సాలిస (మూడవ ఉత్తరాధికారి కాలం) ప్రారంభమైనది. వారి కాలంలో కూడ జమాఅత్ ప్రగతి పథంలో నడవడాన్ని మనం చూశాము. జమాఅత్‌ను అంతం చేయాలని శత్రువులు తమ బలం మొత్తాన్ని వెచ్చించారు. కాని వారు ఎంత ప్రయత్నించిన కూడ చివరికి చరిత్ర పుటలలో జమాఅత్ అభివృద్ధి చెందిన దృశ్యాలే మనకు కనిపిస్తుంటాయి. అలా హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మగారు మృతి చెందిన తరువాత అల్లాహ్ తాలా మరొకసారి తన దైవశక్తి దృశ్యాలను మన ముందు ప్రదర్శించాడు. అలా ఖిలాఫతే రాబిఆ (నాలుగవ ఖలీఫా) కాలం ప్రారంభమైనది. ఆ కాలంలో శత్రువులు మరల జమాఅత్‌ను అంతం చేయాలని ప్రయత్నాలు వేగవంతం చేశారు. కాని నలువైపుల నుండి అపజయాలను, అప్రతిష్టలనే చూడవలసి వచ్చింది. అట్టి శత్రుత్వం వలన హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారికి పాకిస్తాన్‌ను వీడి ప్రస్థావనం చేయవలసి వచ్చింది. ఇంగ్లాండ్‌లో ప్రధాన కేంద్రమును ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఆ నాటి నుండి జమాఅత్ ఏ విధముగా ప్రగతి పథంలో నడుస్తుందో ప్రపంచం చూస్తూనే ఉంది. జమాఅత్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసిన వారే జమాఅత్ అభివృద్ధిని చూసి ఆవేశంతో రగిలిపోసాగారు. మరల హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మగారు మృతి చెందారు. అప్పుడు అల్లాహ్ తాలా మరల తన వాగ్దానాలను నెరవేర్చుతున్న అద్భుత దృశ్యాలను ప్రదర్శిస్తూ 5వ ఉత్తరాధికారిని ఎన్నుకున్నాడు. నేను అనేక బలహీనతలను కల్గి ఉన్నప్పటికి అల్లాహ్ తాలా నాకు అసాధారణమైన సహాయ సహకారాలను అందిస్తున్నాడు. ఫలితముగా జమాఅత్ అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతూనే పోతుంది. ఈ మధ్య కాలంలోనే డజన్‌కు పైబడిన దేశాలలో నూతనంగా అహ్మదియ్య జమాఅత్ స్థాపన జరిగింది. డజన్‌కు పైబడిన దేశాలలో జమాఅత్ వ్యవస్థను పటిష్టం చేయడమైనది. వందలాది

నగరాలలో, గ్రామాలలో ఉన్నటు వంటి ప్రజలకు అల్లాహ్ తాలాయే స్వయముగా మార్గదర్శకం చేస్తూ, ఖిలాఫత్‌కు అందించబడుతున్న సహాయ సహకారాల దృశ్యాలను వీక్షింపజేస్తూ ప్రజల హృదయాలలో ఖిలాఫత్‌తో ముడిపడి ఉండాలనే ఉత్సాహంను కల్పించి, స్వచ్ఛవంతులైన వారితో జమాఅత్‌ను సుస్థిర పర్చు సామాగ్రిని ఏర్పాటు చేస్తున్నాడు. ఈ దృశ్యాలను అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రదర్శిస్తున్నాడు. ఖిలాఫత్‌తో ముడిపడి ఉన్నటు వంటి మరియు జమాఅత్ అభివృద్ధి చెందునటు వంటి ఈ దృశ్యాలు ఎందుకు ప్రదర్శించబడవు?. ఇవి ప్రదర్శించబడుతాయి. వీటిని గూర్చి అల్లాహ్ తాలా వాగ్దానం కూడ చేశాడు. మరియు ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ భవిష్యవాణి చేశారు. కావున అల్లాహ్ తాలా తన వాగ్దానాలను మర్చిపోడు, చేసిన వాగ్దానాలను భంగపర్చడు. అంతేగాకా తనకు అత్యంత ప్రీతి పాత్రుడైన మన ప్రియతమ ప్రవక్తా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణులు పూర్తి చేయడంలో ఎలాంటి బలహీనతలు చూపడు. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణి చేశారు. అదేమనగా అల్లాహ్ తాలా కోరుకున్నంత వరకు మీలో ప్రవక్తుత్వం కొనసాగుతుంది. అనగా ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వ కాలం. మరల ఇలా తెలిపారు. ఆ తరువాత దానిని ఎత్తివేయును. బదులుగా ప్రవక్తుత్వ పరంపరపై కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థను స్థాపించును. ఆ తరువాత అల్లాహ్ కోరుకున్న సమయంలో అట్టి అనుగ్రహాన్ని కూడ ఎత్తివేయును. అప్పుడు అతని కోరిక మేరకు బాధించే చక్రవర్తుల సామ్రాజ్యాలు ఏర్పడును. దాని వలన ప్రజల మనస్సు బాధించ బడును. కొరత ఏర్పడును. మరల ఈ కాలం కూడ అంతమైపోవును. ఆ తరువాత దేవుని ఆకాంక్ష మేరకు అంతకు మించి కఠినముగా వ్యవహరించే సామ్రాజ్యాములు ఏర్పడును. అలా చివరికి అల్లాహ్ తాలా కారుణ్యం పొంగిపోర్లును. అట్టి దౌర్జన్యపు కాలమును అంతమొందించును. ఆ తరువాత ప్రవక్తుత్వ విధానంపై నడుచునట్టి ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమవును. ఆ తరువాత హుజూర్ (స) మౌనంగా ఉండి పోయారు. **(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 6, పేజి 285, హదీస్ 18596, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బీరూట్ 1998)**

మొత్తానికి మనం చాలా అదృష్టవంతులము. ఎందుకనగా మనం ఈ భవిష్యవాణి పూర్తి కావడాన్ని చూస్తున్నాము. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియశిష్యుని జమాఅత్‌తో వాస్తవముగా అనుసంధానమై ఉన్నవారే అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలకు వారసులు అవుతారు. ఇన్షా అల్లాహ్.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అవతరణ తరువాత ముసల్మానులలో ఉన్నటు వంటి ఖిలాఫత్‌ను ఏర్పర్చు ఆలోచనలు కూడ అంతరించి పోయాయి. ప్రస్తుతం ప్రభుత్వాలు మాత్రమే ఉన్నాయి. ఒకవేళ ఆయా ప్రభుత్వాలు దౌర్జన్యముగా వ్యవహరించినచో అల్లాహ్ తాలా శిక్ష నుండి అవి తప్పించుకోలేవు.

కొన్నిసార్లు అల్లాహ్ తాలా శిక్షించు విషయంలో ఆలస్యం చేస్తాడు, కాని దౌర్జన్యులను మాత్రం ఎన్నడు వదిలిపెట్టడు.

మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా ప్రవక్తుత్వ విధానంలో ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిష్యరికంలో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేశాడు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ తమ తరువాత జమాఅత్‌లో ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని తెలిపారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. నేను ఖలీఫాలందరికి నాయకుడిని. **(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 282, ఎడిషన్ 1984)** కావున ఇకపై ఎవరు అవతరించిన నా అనుసరణలోనే అవతరించెదరు. కావున ఒకవేళ ప్రపంచ పరంగా ఎవరు ఎంత బలప్రదర్శన చేసినా చేయండి, వాస్తవం మాత్రం ఇకపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌ను కాదని మరెక్కడ కూడ ఖిలాఫత్ వ్యవస్థ వేరుగా ఏర్పడదు.

మొత్తానికి హుజూర్ (అ) మరణ సమయం ఆసన్నమైనప్పుడు హుజూర్ (అ) ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుంది అనే శుభవార్తను అందజేస్తూ ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. (1) మొదటిది:- స్వయముగా ప్రవక్తల హస్తాల ద్వారా తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది:- ప్రవక్త మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని చెదిరిపోయిందని ఆలోచింతురు. ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసింతురు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించి పోవును. కొందరు దురదృష్టవంతులు మత భ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ రెండవసారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపరుస్తాడు. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హు గారి సమయంలో ఈ విధముగానే జరిగింది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి)ను ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనము చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానమును పూర్తి చేసెను. **వలయుమక్కిననృ లహుం దీనహుముల్లజి ర్తజాలహుం వల యుబద్దిలన్నహుం మ్మిమ్ బఅది ఖౌఫిహిం అమ్‌నా (న్నూర్:56)** అనగా భయస్థితి తరువాత మళ్ళి వారి పాదములను మేము స్థిరపరుచుదుము."

మరల ఇలా తెలిపారు " కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్దతి ఇదే. విరోధుల రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్దతిని విడిచిపెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయమును గూర్చి మీరు దు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాదు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడా అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. "

ఇక్కడ నేను ఒక విషయాన్ని తెలియజేయాలనుకుంటున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వయస్సును గూర్చి చర్చించేవారికి ఇందులోనే సమాధానం ఉన్నదని నేను విడమర్చి చెబుతున్నాను. అనగా హుజూర్ (అ) తమ వయస్సును లెక్కించి ఇక కొన్ని సంవత్సరాలే మిగిలి ఉన్నాయని ఇక్కడ తెలుపలేదు. వాస్తవానికి ఇక్కడ హుజూర్ (అ) తిరిగి వెళ్ళు సమయంను గూర్చి సూచన ప్రాయంగా తెల్పడమైనది. అంతేగాని వయస్సుకు ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు. కేవలం తమ బాధ్యత పూర్తి గావించబడిన విషయానికే ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

మొత్తానికి హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. "నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితీయ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. కావున మీపై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్య వాగ్దానాలు చేయువాడు. విశ్వసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు, ఎన్నో ఆపదలు సంభవించు సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము ఉండును. "

**(అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 304-306)**

ఈ వాగ్దానాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ద్వారా కొన్ని పూర్తి గావించబడ్డాయి. మరికొన్ని పూర్తి గావించబడుతున్నాయి. మిగిలినవి రాబోవు కాలంలో పూర్తి గావించబడుతుండగా ప్రజలు చూస్తుంటారు. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ తాలా వాగ్ధానం ప్రకారం హుజూర్ (అ) పరమపదించిన తరువాత మొదటి ఖలీఫా గారి కాలం ఏర్పడింది. జమాఅత్ ప్రగతి పథంలోకి అడుగులు వేసింది. ఆ తరువాత రెండవ ఖలీఫా గారి కాలం వచ్చింది. జమాఅత్ చాలా అభివృద్ధి చెందినది. ప్రపంచంలోని అనేక దేశాలకు జమాఅత్ విస్తరించింది. ఆ తరువాత మూడవ ఖలీఫా కాలం వచ్చింది. జమాఅత్ మరికొంత అభివృద్ధి చెందినది. ఆ తరువాత నాలుగవ ఖలీఫా కాలం వచ్చింది. జమాఅత్ అనేక రంగాలలో అభివృద్ధి సాధించింది. మరల ఐదవ ఖలీఫా కాలం వచ్చింది. జమాఅత్ ఇంకా అభివృద్ధి చెందుతూ వెళ్ళుతుంది. శత్రువులు పూర్తి స్థాయిలో ఆటంకములు, అవరోధాలను ఏర్పాటు చేసినప్పటికి జమాఅత్ ప్రతిరోజు అభివృద్ధి చెందుతూనే ఉన్నది. నిజానికి పూర్వంవలే అల్లాహ్ తాలాయే స్వయముగా సుదూర ప్రాంతాలలో , దేశాలలో ఉన్నటు వంటి మరియు ఎన్నడు వర్తమాన ఖలీఫాను చూడనటువంటి ప్రజలకు దిశానిర్ధేశం చేస్తూ వారు ఖిలాఫత్ పతాకం క్రిందికి వచ్చే విధముగా వారికి మార్గదర్శకం చేస్తున్నాడు. ముసల్మానులు మరియు ముస్లిమేతరులకు చెందిన వందలాది, వేలాది మంది ప్రజల హృదయాలను అల్లాహ్ తాలాయే అహ్మదియ్యత్ వైపు మళ్ళిస్తున్నాడు. హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానములను పూర్తి చేస్తూ ప్రతిరోజు జమాఅత్‌కు సహాయ సహకారములను అందిస్తున్న దృశ్యాలను చూపిస్తున్నాడు. అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను సుస్థిర పరుస్తానని వాగ్దానం చేసిన తరువాత ఏ విధముగా ప్రజల హృదయాలలో ఖిలాఫత్‌తో అనుబంధము మరియు ఖిలాఫత్‌తో ముడిపడి ఉండాలనే ఉత్సాహంను నింపుతున్నాడో తెల్పునట్టి కొన్ని సంఘటనలను మీ ముందు ప్రస్తావించుతాను. వాటి ద్వారా కూడ అహ్మదియ్య ఖిలాఫత్‌కు అల్లాహ్ తాలా అందిస్తున్న సహాయ సహకారముల దృశ్యాలను మనం చూడవచ్చును.

బుకీనాఫాసూ ఆఫ్రీకా ఖండానికి చెందిన ఒక దేశం. అక్కడి ముఅల్లిమ్ గారు ఇలా వ్రాసారు. మా గ్రామంలో మొదటిసారి ఎం.టి.ఏ చానల్‌ను ప్రారంభించినప్పుడు ఇక్కడి ప్రజలు మొదటి సారిగా వర్తమాన ఖలీఫాగారిని చూశారు. ప్రజల ముఖములు సంతోషముతో వెలుగొందాయి. కన్నుల వెంట ఆనంద భాష్పాలు వచ్చాయి. కొన్ని రోజుల తరువాత అక్కడి నుండి ఒక బృంధం వచ్చింది. ఎం.టి.ఏ కు కృతజ్ఞతలు తెల్పింది. ఆపై ఇలా అన్నారు. వాస్తవానికి వర్తమాన ఖలీఫాను

కలుసుకోవడానికి వెళ్ళే పరిస్థితి మాకు లేదు. కాని ఎం.టి.ఏ ద్వారా వర్తమాన ఖలీఫాను చూస్తుండగా మా కన్నులకు చల్లదనము మరియు మా మనస్సుకు ప్రశాంతత లభిస్తున్నాయి. ఈ విధముగా మేము ప్రతిరోజు ఎం.టి.ఏ ద్వారా వర్తమాన ఖలీఫాను కలుసుకునే అదృష్టం మమ్ము వరించింది. ఈ విధముగా అల్లాహ్ తాలా ప్రజల మనస్సులో అభిమానంను నింపుతున్నాడు. ఇంతవరకు ఖలీఫాను కలవని వారి మనస్సులో కూడ ఖిలాఫత్ పట్ల అభిమానంను నింపుతున్నాడు.

ఖిలాఫత్ ద్వారా అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రజలకు ఇస్లాంను గూర్చి మార్గదర్శకం చేస్తున్నాడు అనే విషయాన్ని గూర్చి గేంబియాకు చెందిన అమీర్ సాహెబ్ ఇలా వ్రాసారు. సాంబా అనే పేరు గల ఒక మోటర్ మెకానికల్ ఉన్నాడు. నేను ప్రసంగిస్తుండగా లేదా జుమా ప్రసంగాన్ని ఇస్తుండగా అతడు దైవికముగా ఎం.టి.ఏ లో నన్ను చూశాడు. నా ప్రసంగం విన్న తరువాత అతడు " ఈ వ్యక్తికి దేవుని సహాయం అందుతుంది అనుటలో ఎలాంటి సందేహం లేదు " అని తెల్పి ఆపై అతడు తన కుటుంబానికి చెందిన 14 మంది సభ్యులతో కలిసి బైఅత్ చేశాడు. వారి వ్యాపారం నామమాత్రంగా కొనసాగుతుండేది. కాని అల్లాహ్ తాలా అనుగ్రహించాడు. కావున మరల వారు ఇలా తెలిపారు. ఇదంతయు అహ్మదియ్యత్ వలనే సాధ్యమైనది. అంధాకారంలో ఉన్నవారికి అహ్మదియ్యత్ ఒక ప్రకాశించే సూర్యుడి వంటిది అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఖిలాఫత్‌కు లభించే సహాయ సహకారములను అన్యులు కూడ అంగీకరిస్తున్నారు. ఆపై వారు కూడ జమాఅత్‌లో చేరుతున్నారు. ఇది ఆఫ్రికాకు చెందిన ఉదాహరణ. ఇప్పుడు అరబ్‌కు చెందిన వారి ఉదాహరణ వినండి. వారు జర్మనీలో ఉంటున్నారు. జర్మనీ ప్రచార కార్యకర్త ఇలా వ్రాసారు. ఆ అరబ్ వ్యక్తి వారు ఏర్పాటు చేసిన ప్రచార స్టాల్ వద్దకు వచ్చాడు. జర్మనీ భాషలో అనువదించబడిన ఖుర్‌ఆన్‌ను తీసుకవెళ్ళాడు. సంప్రదింపుల కోసం తన ఫోన్ నెంబర్ కూడ ఇచ్చారు. గత సంవత్సరం జల్సా సాలాన జర్మనీలో పాల్గొనాలని అతనిని ఆహ్వానించడం జరిగింది. ఇది కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ఘటన. అందుకే గత సంవత్సరం అనగా ఈ ఘటన జరిగిన సంవత్సరంనకు ముందు సంవత్సరం అని అర్థం. మొత్తానికి అతడు తన పరీక్షల కారణంగా జల్సాలో పాల్గొనలేక పోతున్నానని చెప్పాడు. తనకు బదులుగా తన సోదరుడిని మరియు తమ కుటుంబ సభ్యులలో మరొకరిని జల్సాకు పంపించాడు. అక్కడ జల్సాలో వారి సోదరుడు నా ప్రసంగం విన్న తరువాత " ఈ వ్యక్తికి ఖచ్చితముగా అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందుతున్నాయి" అని తెల్పినాడు. అలా ఖిలాఫత్ సత్యమైనది అనే భావనను అల్లాహ్ తాలా అతని మనస్సులో కల్పించాడు. ఫలితముగా ఆ వ్యక్తి ఆ రాత్రియే బైఅత్ ఫారం నింపి జమాఅత్‌లో చేరినాడు.

ఈ ఉత్సాహంను కేవలం అల్లాహ్ తాలాయే ప్రజల మనస్సులో నింపుతున్నాడు. అలా ఎందుకు నింపుతున్నాడు అనగా, అల్లాహ్‌యే ఇందుకు అనుగుణముగా వాగ్దానం చేశాడు. ఇక మిగిలిన ఆ అరబ్ వ్యక్తి కుటుంబ సభ్యులు ఆ రోజున బైఅత్ చేయలేదు కాని, జమాఅత్‌ను గూర్చి తెలుసుకొనుటకై చాలా ప్రశ్నలు అడిగారు. అరబ్‌లతో నా భేటి కార్యక్రమము కూడ నిర్వహించబడింది. అవిశ్వాస ఫత్వాలను గూర్చి ఒక ప్రశ్నను అడగాలనుకున్నారు. ఆ ప్రశ్ననే మరొక అరబ్ మిత్రుడు అడిగాడు. అందుకు నేను చాలా వివరముగా సమాధానమును ఇచ్చాను. ఆ సమాధానంను విన్న తరువాత ఆ వ్యక్తి సంతృప్తి చెందాడు. ఫలితముగా బైఅత్ కార్యక్రమము కంటే ముందే అతడు బైఅత్ ఫారంను నింపాడు, ఆపై వారు స్వయముగా చేతిపై బైఅత్ చేశాడు. ఆ తరువాత బైఅత్ కార్యక్రమంలో కూడ పాల్గొన్నాడు.

అల్లాహ్ తాలా ఏ విధముగా సహృదయులను మూకుమ్మడిగా తీసుకవచ్చి జమాఅత్‌లో చేర్చుతాడు?, ఖిలాఫత్ విషయంలో చేసిన వాగ్దానాలను ఏ విధముగా నెరవేర్చుతాడు? అనే విషయాన్ని గూర్చిన ప్రస్తావన. గేంబియాకు చెందిన అమీర్ సాహెబ్ ఇలా వ్రాసారు. కేరంగూర్ అనే ప్రాంతం ఉన్నది. ఆ ప్రాంతంలో జమాఅత్‌ను ఏర్పాటు చేసినప్పుడు అల్ హాజ్ ఫాయే సాహెబ్ అనే వ్యక్తి జమాఅత్‌ను తీవ్రముగా వ్యతిరేకించసాగాడు. జమాఅత్‌కు చెందిన లిటరేచర్‌ను చేతితో పట్టుకోవడానికి కూడ ఇష్టపడేవాడు కాదు. అయినా కూడ మన ప్రచార కర్తలు ధైర్యం కోల్పోలేదు. నిరంతరం అతనికి ప్రచారం చేస్తూనే ఉన్నారు. ఒకరోజు గ్రామంలో నూతన అహ్మదీయుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో మన ప్రచార కర్త ఆ వ్యక్తితో మీరు ఎలాంటి పుస్తకం చదవకున్నా పర్వాలేదు కాని ఒకసారి మీరు మా మిషన్ హౌజ్‌కు రండి, మా కార్యక్రమమును ఒకసారి తప్పకుండా చూడండి, మేము అక్కడ మీకు ఎలాంటి ప్రచారం చేయము, ఈ అంశంను గూర్చి మీతో ఎలాంటి సంభాషణలు చేయము, మీరు కేవలం మా కార్యక్రమములో పాల్గొని మా మాటలను వినండి అని ఒప్పించారు. అందువలన ఆ వ్యక్తి మిషన్ హౌజ్‌కు వచ్చాడు. ఆపై ఇలా అన్నాడు. నేను మీ శిక్షణ తరగతులలో పాల్గొనాలను కోవడం లేదు, కాని ప్రక్కనే ఉన్నటు వంటి టీ.వి గదిలో కూర్చుంటాను. అందువలన అతనిని టీ.వి గదిలో కూర్చొబెట్టి ఎం.టి.ఏ ను చూపించారు. అతనిని ఆ గదిలోనే కూర్చుండబెట్టి మిగిలిన వారందరు శిక్షణా తరగతులలో పాల్గొనుటకు మస్జిద్‌కు వెళ్ళిపోయారు. ఆ సమయంలో అతడు ఎంటిఏలో ప్రసారం అవుతున్న నా గత జుమా ప్రసంగంను విన్నాడు. శిక్షణా కార్యక్రమాల తరువాత అతనిని పలుకరించగా అతడు ఇలా అన్నాడు. ఈ వ్యక్తి అసత్యవంతుడు కాదు. అనగా ఖిలాఫత్ నాకు సత్యమైనదిగా అనిపిస్తుంది. కావున ఇక నేను వెన్నుచూపడం సరికాదు. ఆ తరువాత అతడు తన కుటుంబ సభ్యులైన 10 మందితో కలిసి బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినాడు. ఇది మానవుని పనియా?. కాదు. నిశ్చయముగా అల్లాహ్ తాలా తన వాగ్దానములను సత్యము చేసి చూపుతున్నాడు.

ఖిలాఫత్‌తో అనుబంధంను పెంచుకునే మరియు అల్లాహ్ తాలా వాగ్దానం పూర్తి గావించబడు మరొక ఘటన గలదు. కెమ్రూన్‌కు చెందిన గ్వాండేరే నగరంలోని ఒక వీధిలో 8 కుటుంబాలు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినాయి. నూతన అహ్మదీయులు ఇలా తెలిపారు. ఎంటిఏ మా పిల్లల భవిష్యత్తును మార్చివేసింది. మా పిల్లల ధార్మిక పరిజ్ఞానంను పెంచింది. వారిలో 11వ తరగతి చదువుతున్న ఒక నవ యువకుడు అబ్దుర్రహ్మాన్‌గారు నా జుమా ప్రసంగాలను చాలా ఉత్సాహంగా వింటూ ఉంటాడు. చాలా అభిమానంను కల్గియున్నాడు. శుక్రవారం రోజున స్కూల్ టీచర్‌తో నేను జుమా ప్రసంగాన్ని వినుటకు ఇంటికి వెళ్ళాలి అని అడిగేవాడు. టీచర్ అడిగినప్పుడు నేను స్కూల్‌ను వదిలి వేస్తాను కాని, జుమా ప్రసంగాన్ని వదిలి వేయలేను అని సమాధానం ఇచ్చాడు. ఇది ఆ యువకుడి విశ్వాసం. వారి తండ్రి ఇలా తెలిపాడు. ప్రతి శుక్రవారం స్కూల్ మధ్యలోనే జుమా ప్రసంగం వినడానికి ఇంటికి వస్తుంటాడు. అబ్దుర్రహ్మాన్ స్వయముగా ఇలా తెలిపాడు. జుమా ప్రసంగం వినడం వలన నా విశ్వాసం మరియు నా పరిజ్ఞానం పెరుగుతున్నాయి. అంతకు ముందు నేను చేసిన తప్పుడు పనులన్నింటిని వదిలివేశాను.

మొత్తానికి ఇలాంటి వ్యక్తులే ఖిలాఫత్‌తో ముడిపడి ఉంటామని చేసిన వాగ్దానమును నెరవేర్చుతున్నారు. నిశ్చయముగా ఒకానొక సమయంలో వీరందరు విశ్వాసంలో అభివృద్ధి చెంది అందరి కంటే ముందు క్రమంలో ఉంటారు. ఎందుకనగా వీరు వాగ్దానములకు నిదర్శనాలుగా నిలవాలని కోరుకుంటున్నారు.

మరల అల్లాహ్ తాలా యొక్క మార్గదర్శకం మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఖిలాఫత్‌తో ముడిపడి ఉండేలా చేస్తానని చేసిన వాగ్దానంను గూర్చిన ఘటన ఈ విధముగా గలదు. బుకీనాఫాసూ దేశంలోని ఒక ప్రాంతంలో చాలా రోజులుగా ప్రచారం చేసిన ఎలాంటి ఫలితం కనిపించలేదు. కావున ముఅల్లిమ్ గారు తిరిగి వెళ్ళుచూ కొంత మందితో మీరు మా నగరానికి వచ్చినప్పుడు తప్పకుండా మా ఇంటికి ఒకసారి రండి అని చెప్పారు. ఈ క్రమంలోనే ఆ గ్రామానికి చెందిన బోన్ సాహెబ్ అనే వ్యక్తి కొన్ని రోజుల తరువాత నగరానికి వచ్చినప్పుడు ముఅల్లిమ్ గారి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో ఎం.టి.ఏ నడుస్తున్నది. ఎంటిఏలో కొంత సమయం వరకు అతడు నన్ను చూసిన తరువాత ఇలా అన్నాడు. ఈ వ్యక్తిని నేను ఇంతకు ముందే కలలో చూశాను. ఆ తరువాత ఆ వ్యక్తి ఎలాంటి ఆధారాలను అడగకుండానే అహ్మదియ్యత్‌లో చేరిపోయాడు. ఆ తరువాత తమ గ్రామానికి తిరిగి వెళ్ళి గ్రామస్తులకు కూడ విషయాన్ని తెలియజేశాడు. ఫలితముగా ఆ గ్రామానికి చెందిన అనేక మంది బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ గ్రామంలో ఒక పటిష్టమైన జమాఅత్ ఏర్పడింది.

అల్లాహ్ తాలా సహాయ సహకారములకు చెందిన మరొక ఘటన గలదు. అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రజల మనస్సులో ఖిలాఫత్ పట్ల అనుబంధాన్ని పెంచుతున్నాడో, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను ఏ విధముగా బహిర్గతం చేస్తున్నాడో తెల్పునట్టి ఘటన ఇది. ఈ ఘటనను గూర్చి ఖర్ఘజిస్తాన్‌కు చెందిన సుల్తాన్ గారు ఈ విధముగా పేర్కొన్నారు. ఇది ఖర్ఘజిస్తాన్‌కు చెందిన ఒక ప్రాంతం. పూర్తిగా నూతన ప్రాంతం. వారు ఇలా వ్రాసారు. నా కుమారుడికి మరియు నా భార్యకు బైఅత్ చేయు భాగ్యము లభించింది. నేను 2017 నుండి ప్రతి జుమా నమాజ్‌కు జమాఅత్‌కు చెందిన మిషన్ హౌజ్‌కు వెళ్ళడం ప్రారంభించాను. నేను నా భార్య వాహనంలో జుమా నమాజ్‌కు సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్నటు వంటి జమాఅత్ మిషన్ హౌజ్‌కు వెళ్ళుచున్నప్పుడు మార్గ మధ్యలో ఎల్లప్పుడు ఖలీఫా గారి జుమా ప్రసంగపు రికార్డింగ్ వినేవారము. మరల ఇలా తెలిపారు. నేను ఆ జుమా ప్రసంగాలను విన్న ప్రతిసారి నా విశ్వాస భావాలు పటిష్టమవుతూ ఉండేవి. ఇది 2022కు చెందిన ఘటన. ఈ క్రమంలోనే నేను మే 2వ తేది, పవిత్ర రమజాన్ మాసపు చివరిలో పండుగ రోజున బైఅత్ చేశాను. నేను గతంలోనే బైఅత్ చేయవలసి ఉండెను. కాని ఏదో ఒక కారణం చేత బైఅత్ చేయలేక పోయాను. మరల ఇలా తెలిపారు. నేను చాలా సంక్షిప్తముగా వ్రాస్తున్నాను. వాస్తవానికి నా మనస్సులో కదలాడే భావాలను నేను వ్యక్తపర్చలేక పోవుచున్నాను. వాటిని నేను పదాలలో వ్రాయలేక పోతున్నాను. నేను ప్రతి నమాజ్‌లో అల్లాహ్‌తో ఇస్లాంకు చెందిన నా పరిజ్ఞానమును పెంచుము అని దుఆ చేసేవాడిని. ప్రతి జుమా నమాజ్ నా కొరకు నిరంతరముగా ఏంతో కొంత నూతన అంశాలను నేర్పుమార్గమును తెరుస్తూ ఉంటుంది.

గనీబసావూ అనే ఒక దేశం గలదు. ఏ విధముగా అల్లాహ్ తాలా ఖిలాఫత్ ద్వారా ప్రజల మనస్సులను జమాఅత్ వైపు మళ్ళిస్తున్నాడో చూడండి. ఉస్మాన్ బాల్దే సాహెబ్ గారికి చెందిన ఒక ఘటన ఇది. వారు నూతన అహ్మదీయులు. మరొక ప్రాంతంలో ఉండేవారు. వారి బంధువులు అధిక సంఖ్యలో జమాఅత్‌ను

స్వీకరిస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న అతడు జమాఅత్‌ను వ్యతిరేకించుటకు కొంత మంది మౌల్వీలను ఏకం చేసి ఆ గ్రామానికి తీసుకవచ్చాడు. అందుకు మన ముఅల్లిమ్ గారు అతనితో మీరు తప్పకుండా వ్యతిరేకించండి. కాని ఒక్కసారి మా సందేశాన్ని కూడ వినండి అని అన్నారు. అక్కడి ప్రజలలో ఉన్న మంచి తనం ఏమిటనగా వ్యతిరేకిస్తున్నప్పటికి కూడ ఎదుటి వ్యక్తి మాటలను వినడానికి సిద్ధముగా ఉంటారు. అంతేగాని పాకిస్తానీయుల వలే మొండిగా వ్యవహరించరు. మౌల్వీలు రావడానికి తిరస్కరించారు. మౌల్వీల స్వభావమే అంత. వారు ముందుగానే తిరస్కరిస్తారు. కాని ఉస్మాన్ సాహెబ్ గారు మాత్రం అంగీకరించారు. జమాఅత్ సందేశాన్ని వినడానికి వెళ్ళాడు. కావున అతనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆగమనం గూర్చి వివరించడం జరిగింది. అతడు శుక్రవారం రోజున వచ్చాడు. ఆ రోజు నా జుమా ప్రసంగం ఎంటిఏలో ప్రత్యక్ష ప్రసారం కొనసాగుతున్నది. "మేము ప్రత్యక్ష ప్రసారం ద్వారా నేరుగా జుమా ప్రసంగం వింటాము. కావున ఒకవేళ మీ వద్ద సమయం ఉన్నచో కొంత సమయం జుమా ప్రసంగంను వినండి" అని అతనికి తెలిపారు. అందుకు అతడు నేను కూడ కొంత సమయం జుమా ప్రసంగాన్ని వింటాను అని అన్నాడు. ఆ తరువాత అతడు జుమా ప్రసంగం వినడం ప్రారంభించిన తరువాత సమయాన్ని మర్చిపోయాడు. చాల శ్రద్ధతో జుమా ప్రసంగాన్ని వినసాగాడు. అలా జుమా ప్రసంగం మొత్తాన్ని విన్నాడు. ఆ తరువాత ఇలా అన్నాడు. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు నేను విన్నట్లుగా అవిశ్వాసులు కాజాలరు. ఎందుకనగా మీ ఖలీఫా గారు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్‌ల జీవిత చరిత్రపై ప్రసంగిస్తున్నారు. కొన్ని సార్లు కొంత మంది అహ్మదీయులు మాకు ఇస్లామీయ చరిత్రను గూర్చి తెల్పవలసిన అవసరం ఏమి ఉన్నది? అని మాట్లాడుకుంటారు. కాని ఈ ప్రసంగాలే ప్రజల కొరకు మరియు ముసల్మానుల కొరకు ప్రచార మాధ్యమాలుగా నిలుస్తాయి. అందుకే ప్రస్తావించ వలసిన అవసరం ఉన్నది. పైగా మన విజ్ఞానం కూడ అభివృద్ధి చెందుతుంది. మనలోని అనేక వందల మందికి ఈ విషయాలను గూర్చి ఏ మాత్రం తెలియదు.

మరల ఇలా తెలిపాడు. ఏ అవిశ్వాస జమాఅత్ కూడ అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహింలను గూర్చిన ప్రసంగాలు చేయదు. ఆ తరువాత నుండి అతడు జమాఅత్‌ను వ్యతిరేకించడం వదిలివేశాడు. పైగా తన కుటుంబీకులతో కలిసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాడు. ఇప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అతడు తన ప్రాంతంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. జమాఅత్ వ్యవస్థలతో కూడ అతడు ముడిపడి ఉన్నాడు.

అన్యమతస్థులను అల్లాహ్ తాలా ఖిలాఫత్ పిలుపు ద్వారా మార్గదర్శకంలో నడిపించు ఘటన ఒకటి గలదు. ఈ ఘటన కోంగో కన్షాకు చెందినది. అక్కడి ప్రాంతీయ మిష్నరీగారు ఇలా తెలిపారు. మా ప్రాంతానికి చెందిన ఒక గ్రామంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాము. అందువలన కొంత మంది ముస్లిములు , ముస్లిమేతరులు పకడ్బందిగా జమాఅత్‌ను వ్యతిరేకించు కార్యక్రమాలను ప్రారంభించారు. అలా మూడు నెలల తరువాత అట్టి వ్యతిరేకులలో ఒకరైన ఉస్మాన్ గారు ఒకరోజు మిషన్ హౌజ్‌తో సంప్రదింపులు జరిపారు. ఆ క్రమంలో వారు తమ కుటుంబ సభ్యులందరితో కలిసి జమాఅత్‌లో చేరుతున్నట్లుగా తెలిపారు. అందుకు గల కారణాలను అడిగి తెలుసుకోగా వారు ఇలా తెలిపారు. ఒకరోజు నా భార్య సాటిలైట్ చానల్ చూస్తుండగా ఆ క్రమంలోనే మీ టీ.వి చానల్ కనిపించింది. నేను అహ్మదియ్యత్‌ను వ్యతిరేకించడంలో ముందు ఉండడాన్ని నా భార్య గమనించింది కావున ఆమే నన్ను టీ.వి చూడడానికి పిలిచింది. ఆ సమయంలో కూడ నేను నా భార్యతో జమాఅత్‌ను గూర్చి చెడుగా మాట్లాడుతుండగా, నా భార్య నన్ను అడ్డుకొని ముందుగా ఈ కార్యక్రమాన్ని పూర్తిగా వినండి, ఆ తరువాత మాట్లాడండి అని అన్నది. ఆ సమయంలో టీ.వీలో నా జుమా ప్రసంగం ప్రసారమవుతుంది. జుమా ప్రసంగం విన్న తరువాత " నా చెవులకు వినిపించిన ఈ బోధనలే నేటి కాలపు నిజమైన ఇస్లామీయ బోధనలు" అని తెలిపాను. అలా ఖలీఫా గారి ప్రసంగం విన్న తరువాత జమాఅత్ సత్యత నాపై బహిర్గతమైనది. నా అనుమానాలన్నియు దూరమైపోయాయి.

ఖిలాఫత్ పట్ల అభిమానాన్ని అల్లాహ్ తాలా ఏ విధముగా మనస్సులలో సుస్థిరపరుస్తాడో? ఏ విధముగా విశ్వాసాన్ని పటిష్టం చేస్తాడో ? తెల్పు ఘటన మరొకటి గలదు. ఒక వ్యక్తి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికి, ఎన్నడు ఖలీఫాను చూడనప్పటికి నేను ముందుగా తెల్పినట్లు తమ అభిమాన భావాలను ఏ విధముగా వ్యక్తపరుస్తున్నాడో చూడండి!.

సెనిగాల్‌కు చెందిన ఉమర్ గారు ఇలా తెలిపారు. నేను మీ జుమా ప్రసంగాన్ని ఎప్పుడు విన్నా కూడ నా మనస్సులో ఒక విచిత్రకరమైన భావాలు కదలాడుతాయి. ఈ భావాలు ఎల్లప్పుడు కొనసాగేలా దుఆలు చేయండి. జుమా ప్రసంగాన్ని వింటున్న సమయంలో కన్నుల వెంట కన్నీరు కారుతుంది. మీ పట్ల నాకు అమితమైన అభిమానం ఉన్నది. అల్లాహ్, అతని ప్రవక్త (స), మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి ఖలీఫాల పట్ల గల అభిమానం, ప్రపంచం మరియు ప్రాపంచిక సాధానల పట్ల ఉన్నటు వంటి ప్రేమ కంటే ఎక్కువగా నాకు ఉండేటట్లుగా దుఆ చేయండి. మరల ఇలా తెలిపారు. మీ దుఆల వలన నా వ్యాపారం విజయవంతముగా కొనసాగుతుంది. మొత్తానికి ఇవన్నియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేసిన వాగ్దానములను పూర్తి గావించబడుతున్న దృశ్యాలకు నిదర్శనం.

మరల బెల్జియం అమీర్ సాహెబ్ గారు ఇలా వ్రాసారు. మరాకిష్‌కు చెందిన ఒక మిత్రుడు ముస్తఫా గారు ఉన్నారు. వారు అహ్మదియ్యత్‌ను గూర్చి చాలా అధ్యాయణం చేసిన తరువాత అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వారు ఇలా తెలిపారు. నేను బాల్యం నుండే చాలా మంది ఉలమాల మధ్య జీవితాన్ని గడిపాను. కాని ఖలీఫా గారి జుమా ప్రసంగాలు ఖుర్‌ఆన్ కరీం విశ్లేషణలతో కూడినవే గాకుండా అవి మానవున్ని అల్లాహ్ తాలాకు దగ్గరగా చేయునట్లుగా ఉన్నాయి.

మరల ఇలా తెలిపారు. ఈ జుమా ప్రసంగాలను విన్న తరువాత నుండే నాకు నమాజ్ పట్ల ఆసక్తి పెరగసాగింది. అల్లాహ్ తాలా నాకు సత్య స్వప్నాలను చూపించసాగాడు. అహ్మదియ్యత్ నా జీవితాన్నే మార్చివేసింది. అల్లాహ్ తాలా అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించుతున్నప్పుడు వారు కన్నీటి పర్యంతమయ్యారు.

అల్లాహ్ తాలా తన వాగ్దానముల ప్రకారం ఏ విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ప్రారంభించిన ఖిలాఫత్ వ్యవస్థకు తన సహాయ సహకారములను అందిస్తున్నాడో చూడండి!. ఏ విధముగా ప్రజల మనస్సులను మళ్ళిస్తున్నాడో చూడండి!.

మరొక ఘటన గలదు. గనీబసావూకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. జమాఅత్‌కు చెందిన 21 గ్రామాలలో ఎంటిఏను ఏర్పాటు చేయు భాగ్యము లభించింది. ఒకానొక గ్రామంలో గత సంవత్సరం ప్రచార కార్యక్రమాల వలన అక్కడి ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. కాని ఆ గ్రామంలో ఉన్నటు వంటి నాలుగు కుటుంబాలు మాత్రం అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు నిరాకరించారు. ఆ తరువాత ఆ గ్రామంలో మన ఎంటిఏ టీం, ఎంటిఏను ఏర్పాటు చేయడానికి వెళ్ళినప్పుడు మన ముఅల్లిమ్ ముహమ్మద్ మసాలేవ్ జావ్ గారు ఆయా నాలుగు కుటుంబాల వారిని కూడ మస్జిద్‌కు ఆహ్వానించి, ఒకసారి మా చానెల్‌ను మరియు మా ఖలీఫాను మరియు మన ఇమాం మహ్దీ అలైహిస్సలాంను చూడండి, వారి ఫోటోలను చూడండి అని కోరారు. ఎంటిఏ సెట్ చేసే వరకు మఘ్‌రిబ్ నమాజ్ సమయమైనది. నమాజ్ కోసం టీ.విని కట్టివేయడం జరిగింది. నమాజ్ తరువాత మరల ఎంటిఏను చూపించడం జరిగింది. ఆ సమయంలో హుజూర్ గారి జుమా ప్రసంగం కొనసాగుతున్నది. అహ్మదీయేతరులైన సభ్యులు కూడ చాలా శ్రద్ధతో ఆ కార్యక్రమాలన్నింటిని చూడసాగారు. ఆ సమయంలో మన ముఅల్లిమ్ గారు జుమా ప్రసంగం ఆంగ్లంలో వస్తుంది. కావున నేను అనువాదం చేస్తాను, ఫలితముగా ఖలీఫా గారు ఏమి చెబుతున్నారో మీకు కూడ తెలుస్తుంది అని అన్నారు. అందుకు వారు ఇలా అన్నారు. ఈ ప్రసంగం మాకు అర్థం కాకపోయినప్పటికి, అల్లాహ్ ప్రమాణం! వీరు అసత్యం పలుకరు. ఒకవేళ వీరే జమాఅత్ అహ్మదియ్య ఖలీఫా అయినచో అహ్మదియ్య జమాఅత్ ఎన్నడు అసత్య జమాఅత్ కాజాలదు అని అన్నారు. ఆపై వారు నేను ఇప్పుడే ఇక్కడే అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నాను అని ప్రకటించారు.

కావున ఈ విధముగా కూడ అల్లాహ్ తాలా మనస్సులను మార్చుతుంటాడు. ప్రచారం కొరకు ఖిలాఫత్ ఒక గొప్ప మాధ్యమం. సహృదయులు ఇలాగే చూస్తూ ఇస్లాం యొక్క నిజమైన బోధనలను గూర్చి తెలుసుకుంటారు. ఆపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జమాఅత్‌లో చేరిపోతారు.

గేంబియాకు చెందిన అమీర్ సాహెబ్ గారు ఇలా తెలిపారు. సాంబా అనే ఒక ప్రాంతం గలదు. మేము ప్రచార నిమిత్తం అక్కడి వెళ్ళాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆగమనంను గూర్చి వారికి తెలియపర్చాము. హుజూర్ (అ) జమాఅత్‌లో చేరుటకై గల బైఅత్ నిబంధనలను చదివి వినిపించాము. అందుకు ఆ గ్రామ పెద్ద మరియు ఆ గ్రామ అభివృద్ధి కమిటికి చెందిన చైర్మన్ మరియు ఇమాం నిర్మొహమాటంగా ఇలా అన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇమాం మహ్దీ అలైహిస్సలాం గారి అవతరణ గూర్చి భవిష్యవాణి చేశారు. నేడు మొదటిసారిగా ఇమాం మహ్దీ అవతరణ గురించి మేము వింటున్నాము. పైగా అహ్మదియ్యత్‌ను గూర్చి తెలుసుకున్న నాటి నుండి మేము చాలా ప్రభావితులము అయ్యాము. మరల ఇలా తెలిపారు. కేవలం అహ్మదీయులే నిజమైన ముస్లింలు. ఎందుకనగా వారి వద్ద ఖిలాఫత్ అనే బలం ఉన్నది. ఆ ఖిలాఫత్ వ్యవస్థయే అందరిని ఒకే దారంలో అమర్చుతుంది. ఆ తరువాత వారికి నా ఫోటోను చూపించిన ప్పుడు వారు ఇలా అన్నారు. వీరు సత్యవంతులుగా కనిపిస్తున్నారు. మేము వీరిని టీ.విలో కూడ చూస్తుంటాము. ఆ తరువాత అక్కడ అధిక సంఖ్యలో ఉన్నటు వంటి వారిలో చాలా మంది సభ్యులు బైఅత్ చేశారు. వారికి ఖుర్‌ఆన్ కరీం యొక్క అనువాదంను 3 ప్రాంతీయ భాషలలో అనగా పూలా, మేండికా, ఉలూఫ్‌లో చూపించి నప్పుడు వారు ఇలా అన్నారు. అహ్మదియ్యత్‌యే నిజమైన ఇస్లాం. అహ్మదీయులు అనువాదం చేసినట్లుగా మరే వర్గీయులకు అనువాద భాగ్యం లభించలేదు. చివరిలో ఇలా అన్నారు. ఇకపై వారు ఇన్షా అల్లాహ్ అహ్మదియ్యత్‌పై స్థిరముగా ఉంటామని, ఎన్నడు వెనకడుగు వేయమని, ఎందుకంటే అహ్మదియ్యతే సత్యమైన ఇస్లాం అని, ఇతర మౌల్వీలు తమను మోసం చేస్తున్నారని తెలిపారు.

మరల మాలీకి చెందిన ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. ఒక వ్యక్తి అహ్మదియ్య రేడియో స్టేషన్‌కు వచ్చి ఇలా నేను బైఅత్ చేయాలనుకుంటున్నాను, అహ్మదియ్యత్ వలన నేను నరకం నుండి బయటపడుతున్నాను అని అన్నాడు. అందుకు నేను " ఏ విధముగా?" అని అడిగాను. అప్పుడు ఆ వ్యక్తి ఇలా అన్నాడు. కొంత మంది ఉలమాలు నమాజ్‌ను గూర్చి ప్రస్తావించుతూ నమాజ్‌ను క్రమం తప్పకుండ చదవ వలసిన అవసరం ఏమి లేదని అన్నాడు. అందువలన నేను నమాజ్ చదవడంలో నిర్లక్ష్యమును ప్రదర్శించాను. నమాజ్ విషయంలోనే ఇష్టాఇష్టాలను చేర్చడం జరిగింది. కాని అహ్మదియ్య రేడియో స్టేషన్‌లో మాత్రం నమాజ్ ప్రాధాన్యతను గూర్చి ఖలీఫాగారు ప్రసంగించారు. ఆ ప్రసంగం నన్ను చాలా ప్రభావితం చేసింది. కావున ఆ రోజు నుండి నేను నమాజ్‌ను వదిలి వేయడం అంటే నరకంలోకి ప్రవేశించడమే అని భావించ సాగాను. కావున నేటి నుండి నేను అహ్మదియుడను. ఎన్నడు కూడ నమాజ్‌ను వదిలి వేయను అని తెలిపాడు. ఈ విధముగా నూతన అహ్మదీయులలో కూడ ఇలాంటి ప్రభావం ఉంటుంది. కావున జన్మతా: అహ్మదీయులు కూడ ఈ విషయంలో తమను తాము పరిశీలించుకోవాలి.

ప్రజలు మనకు వ్యతిరేకముగా మాట్లాడుతూనే ఉంటారు. అవిశ్వాస ఫత్వాలు జారి చేస్తుంటారు. కాని వారి పరిస్థితిని చూసినచో ఇస్లాం మూల స్థంభాలలో అతి ప్రధానమైన స్థంభమునే వదిలివేయుచున్నారు. ఖిలాఫత్ ద్వారా ప్రజలకు మార్గదర్శకం చేస్తూ అల్లాహ్ తాలా ప్రజలపై చాలా ఉపకారం చేస్తున్నాడు. ధర్మంలో మార్పులు చేయువారి నుండి వారికి మోక్షాన్ని కల్పిస్తున్నాడు.

మరల నైజీరియాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా తెలిపారు. ఎంటిఏ చూడడానికి చాలా ప్రాంతాలలో చాలా పెద్ద సంఖ్యలో డిష్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాలలోని ప్రజలు జుమా ప్రసంగాలను వింటూ ఉంటారు. ఇతర కార్యక్రమాలను కూడ చూస్తుంటారు. ఇలా తెలిపారు. ఒక వ్యక్తి ఇలా అన్నాడు. నాకు జమాఅత్ విషయంలో అనేక సందేహాలు ఉండేవి. మనస్సు ఏ విధముగాను సంతృప్తి చెందేది కాదు. కాని అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారి జుమా ప్రసంగాలను విన్న తరువాత నుండి సహజ సిద్ధముగానే నా మనస్సు సంతృప్తి చెందసాగింది. నాకు నిజమైన ఇస్లాం దొరికింది. నా సందేహాలన్నియు తీరిపోయాయి. అలా నేను జమాఅత్‌లో కూడ చేరిపోయాను.

మరల సహృదయులకు మార్గదర్శనం చేయునట్టి మరొక ఘటన గలదు. గేంబియా నుండి ముహమ్మద్ సూ గారు స్వయముగా తమ కలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. ఒకరాత్రి నేను కల చూశాను. ఒక వ్యక్తి వచ్చి అతని చేతిని గట్టిగా పట్టుకున్నాడు అనగా కలను చూస్తున్న వ్యక్తి చేతిని గట్టిగా పట్టుకున్నాడు. ఆపై అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వ బర్‌ఖాతహు అని అన్నారు. కాని ఆ కలను చూసే వ్యక్తి వచ్చిన వ్యక్తిని గుర్తుపట్టలేదు. అందుకే అక్కడ ఉన్నవారిని ఈ వ్యక్తి ఎవరు? అని అడిగాడు. అందుకు అక్కడి ప్రజలు వీరు అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు అని సమాధానం ఇచ్చారు. మరుసటి రోజు ఈ వ్యక్తి మన మిషన్ హౌజ్‌కు వచ్చాడు. మన ముఅల్లిమ్‌కు తన కలను వినిపించాడు. ముఅల్లిమ్ గారు ఎంటిఏను చూపించారు. ఆ సమయంలో జుమా ప్రసంగం ప్రసారమవుతుంది. ఆ వ్యక్తి టీవిలో నన్ను చూడగానే వెంటనే, నిన్న నా కలలోకి వచ్చిన వారు వీరే అని తెలిపారు. ఆపై ఆ వ్యక్తి అక్కడే బైఅత్ చేశాడు.

కేమ్రాన్‌కు చెందిన ముబల్లిఘ్ ఇంచార్జ్ ఇలా తెలిపారు. ఆ దేశంలోని మర్వా అనే నగరంలోని ప్రజలు అధికముగా ఎంటిఏ ఆఫ్రీకా చానల్‌ను చూస్తుంటారు. ఆపై జమాఅత్‌లో చేరిపోతున్నారు. ఈ ప్రాంతానికి చెందిన ఒక ఇమాం ముఅల్లిమ్ అహ్మద్ గారు ఇలా తెలిపారు. ఎంటిఏ ద్వారా మా విశ్వాసాలు పెరుగుతున్నాయి. వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాలు మరియు ఉపన్యాసాలు మరియు అరబి కార్యక్రమాలు ద్వారా మాలో తేజస్సు నింపబడుతుంది. ఫలితముగా మాలోని అంధాకారం మాయమైపోతుంది. ఎంటిఏ మరియు అహ్మదియ్యత్ రావడానికి ముందు మేము జంతువులుగా వ్యవహరించామని అర్థమవుతుంది. నేడు ఎంటిఏ మమ్ములను మానవులుగా తీర్చిదిద్దినది.

అల్లాహ్ తాలా ఖిలాఫత్‌కు సహకరించుటకు ప్రజల మనస్సును ఏ విధముగా మళ్ళిస్తున్నాడు? అనే ఘటనకు మరొక ఉదాహరణ గలదు. కేమ్రాన్‌కు చెందిన ముఅల్లిమ్ గారు ఇలా తెలిపారు. ఒకసారి నేను జుమా ప్రసంగాన్ని ఇస్తున్నాను. నెమ్మది నెమ్మదిగా ప్రజలు మస్జిద్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఒక వ్యక్తి కోటు వేసుకొని, తలపై తలపాగ చుట్టుకోని మస్జిద్‌లోకి రావడాన్ని చూశాను. నమాజ్ తరువాత నేను అతనితో మీరు ఈ దుస్తువులను ఎందుకు వేసుకోని వచ్చారు? అని అడిగాను. అందుకు ఆ వ్యక్తి " మనకు ఒక ఆధ్యాత్మిక ఇమాం ఉన్నారు. వారు ఇలాంటి దుస్తువులనే ధరిస్తారు. ఒకవేళ మీరు వారిని గూర్చి తెలుసు కోవాలనుకున్నచో కేబల్‌లో ఎంటిఏ ఆఫ్రీకా అనే చానల్ వస్తుంది. మీరు దానిని చూడండి. ఆ చానల్‌లో ఆ ఇమాం గారి జుమా ప్రసంగాలు వస్తాయి. వారు తమ మస్జిద్‌లో పిల్లల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంటారు. మీరు వారిని చూసినచో వారు సత్యవంతులని, వారికి అల్లాహ్ తాలా సహాయ సహకారములు అందుతున్నాయనే విషయం మీకు అర్థమవుతుంది." అని అన్నాడు. అప్పుడు నేను ఆ వ్యక్తికి బైఅత్‌కు చెందిన 10 నిబంధనలను మరియు అత్తఖ్వా సంచికలోని హుజూర్ ఫోటోను ఆ వ్యక్తికి చూపించాను. నా ఫోటోను ఆ వ్యక్తికి చూపించడం జరిగింది. ఆపై ఈ మస్జిద్‌ను కూడ ఆ ఇమాం గారే నిర్మింపజేశారు అని నేను తెలిపాను. ఆ వ్యక్తికి ఇది అహ్మదియ్య జమాఅత్ మస్జిద్ అని, నేను జమాఅత్ యొక్క మిష్నరీని అని తెలియదు. అందుకు ఆ వ్యక్తి చాలా సంతోషించాడు. ఆ తరువాత తన కుటుంబంతో సహా బైఅత్ చేశాడు.

మొత్తానికి ఈ కొన్ని ఘటణలను నేను మీ ముందు ప్రస్తావించాను. వీటి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పలికిన పదాలకు దేవుని సహాయం ఉన్నదని బహిర్గతమవుతుంది. అనగా ద్వితీయ శక్తిని కొనసాగిస్తానని మరియు దానికి సహాయ సహకారములు అందిస్తానని, ఖిలాఫత్ ద్వారనే ఇస్లాం విజయం తథ్యమని అల్లాహ్ తాలా వాగ్దానం చేసి ఉన్నాడు. అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రజలు మనస్సులను జమాఅత్‌వైపు మళ్ళిస్తున్నాడు. అన్యుల హృదయాలలో అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క ప్రభావాన్ని స్థిరపర్చుతున్నాడు. సహృదయులను ఖిలాఫత్ అహ్మదియ్యతో అనుబంధాన్ని పెంచుతున్నాడు. అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క 116 సంవత్సరాల చరిత్రలోని ప్రతి రోజు అల్లాహ్‌తాలాయే అహ్మదియ్య ఖిలాఫత్‌కు సహాయ సహకారాలను అందిస్తున్నాడని, ప్రతిరోజు జమాఅత్ ప్రగతి పథంలో దూసుకపోతున్నదని నిరూపిస్తున్నది. అల్లాహ్ తాలా నాకు తన అనుగ్రహంతో ఈ బాధ్యతలను నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!. ప్రతి అహ్మదీయుడికి సంపూర్ణ విధేయతతో, స్వచ్ఛతతో అహ్మదియ్య ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకొను భాగ్యాన్ని కల్పించుగాకా!. ప్రళయ దినం వరకు విధేయతను ప్రదర్శించువారు, నిష్టాపరతను పాటించువారు అహ్మదియ్య ఖిలాఫత్‌కు లభించుగాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ చేసిన వాగ్దానాలన్నింటి లక్ష్యాలను పూర్తి చేయుగాకా!. అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా ఏకేశ్వరుడైన అల్లాహ్ అధికారం ప్రపంచంపై కొనసాగును గాకా!. ప్రపంచీకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పతాకం ప్రపంచంలో రెపరెపలాడుచుండు నట్టి దృశ్యాన్ని చూచుదురు గాకా!.

నమాజ్ తరువాత నేను ఇద్దరి పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను. వారిలో ఒకరిది చౌద్రీ ముహమ్మద్ ఇద్రీస్ నస్రుల్లాహ్ ఖాన్ గారిది. వీరు ప్రస్తుతం కెనడాలో నివాసం ఉంటున్నారు. 90 సంవత్సరాల వయసునలో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వీరి తాతగారు చౌద్రీ నస్రుల్లాహ్ ఖాన్ సాహెబ్ రజియల్లాహు తాలాఅన్‌హు గారు అహ్మదియ్య జమాఅత్‌కు ప్రారంభ కాలపు నాజిర్ ఆలాగా సేవ చేయు భాగ్యమును పొందారు. ఇద్రీస్ నస్రుల్లాహ్ ఖాన్ గారు హజ్రత్ చౌద్రీ జఫరుల్లాహ్ ఖాన్ రజియల్లాహు అన్‌హు గారి సోదరుడి కుమారుడు. వీరి తండ్రిగారు చాలా కాలం వరకు కరాచిలోని అహ్మదియ్య జమాఅత్‌కు అమీర్‌గా సేవలందించారు. ఇద్రీస్ నస్రుల్లాహ్ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు గారి మునిమనువడు కూడ. ఇద్రీస్ సాహెబ్ గారి తాత (తల్లి గారి తండ్రి) గారైన హజ్రత్ చౌద్రీ ఫతహ్ ముహమ్మద్ సాహెబ్ సియాల్ రజి గారు జమాఅత్‌కు చెందిన ప్రప్రథమ జీవిత సమర్పితులలో మరియు ప్రప్రథమ ఇంగ్లాండ్‌కు చెందిన ముబల్లిఘ్‌లలో ఒకరు. వీరికి వందలాది మందిని అహ్మదియ్యత్‌లో చేర్పించు భాగ్యము లభించినది. ఇద్రీస్ నస్రుల్లాహ్ సాహెబ్ గారికి 30 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం వరకు సెక్రటరీ ఉమూరే ఆమా లాహోర్‌గా సేవలందించు భాగ్యము లభించినది. మర్కజీ ఇఫ్తా కమిటీ మరియు

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

ఖజా కమిటీలలో సభ్యులుగా మరియు సదర్ (అధ్యక్షుడి)గా కూడ కొనసాగారు. మూడవ ఖలీఫాగారి సమయంలో ఏర్పడిన సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో చారిత్రాత్మకమైన సేవలందించు భాగ్యము లభించిన న్యాయవాదులలో వీరి పేరు ప్రప్రథమ స్థానములో ఉన్నది. 1974లో రబ్వాలో ఉన్నటు వంటి సమ్దాని ట్రిబ్యునల్‌లో ఇద్రీస్ నస్రుల్లాహ్ గారికి హజ్రత్ మూడవ ఖలీఫా రహ్మహుల్లాహు తాలా గారితో కలిసి కోర్టు గదిలో ఉండే భాగ్యము లభించింది. ఆ తరువాత హజ్రత్ మూడవ ఖలీఫా రహ్మహుల్లాహ్ తాలా గారు వారిని అనేక కమిటీలలో సభ్యుడిగా నియమించారు. లాహోర్ జమాఅత్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ వీరు "క్రైస్తవ రద్దు" సమావేశంలో పాల్గొన్నారు. హజ్రత్ నాలుగవ ఖలీఫా గారు లండన్‌కు ప్రస్థానం చేయు సమయంలో రబ్వా నుండి కరాచి వరకు వెళ్ళిన బృంధంలో వీరు కూడ ఉన్నారు. ఇలా చారిత్రాత్మక భాగ్యాన్ని పొందారు. వీరు గొప్ప సలహాదారులు. ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమాభిమానాలను, స్వచ్ఛతను కల్గియుండేవారు. ఈ విషయాన్ని నేను కూడ వ్యక్తిగతంగా గ్రహించాను. అల్లాహ్ తాలా వారి పిల్లలకు కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించుగాకా!. వారిని మన్నించుగాకా! వారిని కరుణించుగాకా!.

రెండవ ప్రస్తావన గౌ॥ కుమార్ ఇద్రీస్ సాహెబ్ కరాచీ గారిది. వీరు చౌద్రీ అజీజ్ అహ్మద్ బాజ్వా గారి కుమారుడు. 90 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన చౌద్రీ ముహమ్మద్ హుస్సేన్ రజియల్లాహ్ తాలా అన్‌హు మరియు హజ్రత్ సర్దార్ భేగం సాహెబా రజియల్లాహు అన్‌హా గార్ల మనమనుడు. మృతుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు. 1959లో సివిల్ సర్వీసెస్‌లో చేరినారు. 45 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు ఉద్యోగం చేశారు. ఈ క్రమంలో వారు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ అత్యున్నత పదవులను చేపట్టారు. ఎల్లప్పుడు ఎంతో విశ్వాసంగా, తమ బాధ్యతలను నెరవేర్చునట్టి అధికారిగా గుర్తించబడేవారు. వారిలో ఉన్నటు వంటి ఈ గొప్ప నడవడికను వారి తండ్రి గారి ఉపదేశాల ప్రతిఫలముగా చెప్పుకోవచ్చును. వారు వీరికి సివిల్ సర్వీస్‌లో చేరుతున్న సమయంలో అలా ఉపదేశించారు. వారి తండ్రి వారితో ఇలా అన్నారు. ఒకవేళ నాకు ఇద్రీస్ మృతి చెందాడు అనే వార్త వినిపించినచో నాకు అంతగా బాధ కలుగదు కాని ఒకవేళ నాకు ఇద్రీస్ ఇతరుల నుండి లంచం తీసుకున్నాడు అనే వార్త వినిపించినచో అది నాకు మరణం కంటే ఎక్కువ బాధను కల్గిస్తుంది. ఒక తండ్రి తన కుమారుడికి చేసిన ఉపదేశం మరియు నేర్పిన శిక్షణ ఇది. హజ్రత్ చౌద్రీ ముహమ్మద్ జఫరుల్లాహ్ ఖాన్ రజి గారి జీవిత చరిత్రకు చెందిన ప్రముఖ పుస్తకం " తహ్‌దీసే నేమత్ " (అనుగ్రహాలకు కృతజ్ఞత) ను ఆంగ్లంలోకి అనువాదం చేయు భాగ్యంను కూడ వీరు పొందారు. తద్వారా ఆంగ్ల భాష ప్రియులలో కూడ ఈ పుస్తకం చాలా ప్రాచుర్యంను పొందినది. 1998 నుండి 2007 వరకు కరాచి జిల్లా కార్యనిర్వాహక సభ్యులలో వీరికి సెక్రటరి ఉమూరే ఖారిజాగా సేవలందించు భాగ్యము లభించినది. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడినప్పుడు వారికి రాష్ట్ర గవర్నర్‌గా సేవలందించు భాగ్యము కూడ లభించింది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారికి వీరు లేఖ వ్రాసారు. ఆ లేఖను బిస్మిల్లాహ్‌తో ప్రారంభించారు. అందుకు ఒక దుష్టుడు వారికి వ్యతిరేకముగా వ్యాజ్యమును వేశాడు. చాలా కాలం వరకు ఆ వ్యాజ్యము కొనసాగింది. అయినా కూడ వారు ప్రతి ఒక్కరితో ప్రేమానురాగాలతో వ్యవహరించారు. చాలా ఎక్కువగా వారు సయోధ్యతను ఏర్పర్చుకునేవారు. ఎంతగా అనగా ఏ మౌల్వీ అయితే వారిపై కేసు వేశాడో, ఆ మౌల్వీయే ఆ కేసు ముగిసిన తరువాత తన ఆర్థిక పరిస్థితులు క్షీణించినందున తనకు ఆర్థిక సహాయం చేయమని అడిగినప్పుడు అతనికి వీరు చాలా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయంను అందించారు. అల్లాహ్ తాలా వీరిని కూడ మన్నించుగాకా!, వీరిని కరుణించు గాకా!. వీరి సంతానానికి కూడ వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును ప్రసాదించు గాకా!. ఆమీన్.

---

**(1వ పేజి తరువాత)**

అనగా ఏ ఉద్దేశము కొరకు నీవు జంతువును ఖుర్బానీ ఇచ్చావో, ఆ ఉద్దేశమును పూర్తి చేసినప్పుడే నీకు ప్రయోజనం చేకూరుతుంది. లేనిచో నీవు కేవలం రక్తాన్ని కార్చినావు, మాంసాన్ని తిన్నావు అనియే అర్థం. దీని వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. **(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 57, ప్రచురణ 2010 ఖాదియాన్)**

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

# సీరతుల్ మహ్దీ

**(రచయిత: హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజియల్లాహ్ అన్‌హు)**

**బిస్మిల్లా హిర్రమా నిర్రహీం**

● గౌ॥ మురాద్ ఖాన్ సాహెబా గారి తల్లి ఖలీఫా సలాహోద్దీన్ సాహెబా గారు తెల్పిన విషయాన్ని క్రీ॥శే॥ హకీం ముహమ్మద్ జమాన్ గారి కుమార్తె మరియు మౌల్వీ అర్జుమంద్ ఖాన్ సాహెబ్ గారి శ్రీమతి అయినా గౌ॥ ఆయిషా భేగం గారు వ్రాతపూర్వకముగా ఈ విధముగా తెలిపారు. హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ సాహెబా తెల్పుచుండా నేను (ఖలీఫా సలాహోద్దీన్ సాహెబా) విన్న విషయమేమనగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ బాల్యంలో వీధిలో ఉన్నటు వంటి ఎవరినుండో " పంది పిల్ల, మలం తిను " అనే తిట్టును విని వచ్చి, ఇంట్లో ఒకటి రెండు సార్లు ఆ పదాన్ని పలుకగా హుజూర్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ పదాన్ని విని ఇలా అన్నారు. మహ్మూద్! మహ్మూద్! ఇటు రా! నేను నీకు ఒక మంచి పదాన్ని నేర్పుతాను. దానినే పలుకుతూ ఉండుము . ఆ పదం " ఓ ముద్దుల కొడుకా!, బెల్లం తినూ ". ఆ తరువాత నుండి మియాఁ సాహెబ్ (హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని గారు) ఆ పదాన్నే పలికసాగారు.

● గౌ॥ మురాద్ ఖాన్ సాహెబా గారి తల్లి ఖలీఫా సలాహోద్దీన్ సాహెబా గారు తెల్పిన విషయాన్ని హజ్రత్ మౌల్వీ షేర్ అలీ సాహెబ్ గారి శ్రీమతి గారు వ్రాత పూర్వకముగా ఈ విధముగా తెలిపారు. "ఒకసారి నా పెద్దకుమారుడైన అబ్దుర్రహ్మాన్ రెండు నెలల పసికందుగా ఉన్నప్పుడు అతనిని ఎత్తుకొని హుజూర్ (అ) సన్నిధికి తీసుకవెళ్ళాను. హుజూర్ (అ) ఆ సమయంలో ఇప్పుడు ఉన్నటు వంటి ఉమ్మే తాహిర భవన ప్రాంతంలో అటు ఇటు నడుస్తున్నారు. నేను సలాం చేశాను, బాలుడి కోసం దుఆ చేయమని విన్నవించుకున్నాను. ఆపై " ఇతడు పాలు త్రాగిన తరువాత నోటి నుండి బయటికి ఉమ్మివేస్తున్నాడు " అని తెలిపాను. అందుకు హుజూర్ (అ) ఆ పసికందు ముఖముపై, శరీరంపై తమ శుభప్రదమైన చేతిని త్రిప్పారు. ఆపై " బాలుడికి రేవంద్‌ఖతాయి, బడీ హర్డ్ మరియు సహాగా పేర్లుగల మూడు ఔషదాలు తీసుకవచ్చి సహాగాను మొత్తగా దంచిపెట్టుకొనుము. బాలుడికి పాలు త్రాపించు సమయంలో దంచిపెట్టుకున్న సహాగాను బాలుడి నోటిలో వేయుము. రేవంద్ ఖతాయి, బడీ హర్డ్‌లను శుద్ధమైన తేనలో కలిపి తినిపించుము" అని అన్నారు.

● గౌ॥ మురాద్ ఖాన్ సాహెబా గారి తల్లి ఖలీఫా సలాహోద్దీన్ సాహెబా గారు తెల్పిన విషయాన్ని భవన నిర్మాణ మేస్త్రి అయినా ఫజా సాహెబ్ గారి శ్రీమతి గౌ॥ హస్సూ సాహిబా వ్రాతపూర్వకముగా ఇలా తెలిపారు. " గుర్దాస్‌పూర్‌లో కరీం ద్దీన్ కేసు కొనసాగుతున్న సమయంలో హుజూర్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో సుమారు 7 నెలల వరకు ఉన్నారు. జమాఅత్‌కు చెందిన చాలా మంది కూడ హుజూర్ (అ)కు తోడుగా ఉండేవారు. ఆ సమయంలో అందరికోసమని ఆవు మాంసంను వండేవారు. కాని నేను ఆ మాంసాన్ని తినేదానిని కాదు. కేవలం ఉట్టి రొట్టెలనే తినేదానిని. ఈ దృశ్యాన్ని చూసి హుజూర్ అలైహిస్సలాం " ఈమే ఉట్టి రొట్టెలనే తింటుంది, కావున అనారోగ్యమునకు గురి కావచ్చును అందుకని సఫియా తల్లితో ఒక చిన్న గిన్నెలో కొన్ని మెత్తటి మాంసం ముక్కలను మంచిగా వండి ఆమెకు వడ్డించమని చెప్పండి. అలా ఆమెకు కూడ ఆవు మాంసం తినడం అలవాటు అవుతుంది" అని అన్నారు. అందువలన ఒకరోజు హజ్రత్ ఉమ్ముల్ మోమినూన్ సాహెబా గారు చాలా బాగా వేయించిన మాంసంను మరియు రెండు రొట్టెలను తీసుకవచ్చారు. ఒక రొట్టె మరియు కొంత మాంసం వారు భుజించారు. మరొక రొట్టెను మరియు కొంత మాంసంను నాకు వడ్డిస్తూ "తిను" అని అన్నారు. నేను తినడం ప్రారంభించాను. అలా తింటూనే ఉన్నాను. చాలా రుచికరముగా ఉన్నది. అలా ఆ రోజు నుండి నాకు ఆవు మాంసం పట్ల అయిష్టత పోసాగింది. అలా నేను ఇష్టంగా తినడం ప్రారంభించాను.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

# జుమా ప్రసంగము

ఒక యుద్ధ ప్రస్తావనలో హజ్రత్ ఖుబైబ్ రజి వీరమరణం పొందిన విషయాన్ని ప్రస్తావించుతున్నాను. ఈ క్రమంలో మరిన్ని వివరాలు ఈ విధముగా గలవు. కర్రపై కట్టివేసి హతమార్చిన వారిలో వీరు మొదటి అనుచరులు. అనగా సిలువపై కట్టివేసి వారిని హతమార్చినారు. అల్లామా ఇబ్నే అసీర్ జజ్రీ ఇలా వ్రాసారు. అల్లాహ్ మార్గంలో సిలువపై ఎక్కించబడిన మొట్ట మొదటి అనుచరుడు హజ్రత్ ఖుబైబ్ రజి.

హజ్రత్ ముఆవియా బిన్ అబూసుఫ్యాన్ రజి తన మరియు తన తండ్రి ఇస్లాం స్వీకరించుటకు ముందు జరిగిన ఒక ఘటనను ఈ విధముగా ప్రస్తావించారు. ఇతర ప్రజల వలే నేను కూడ నా తండ్రితో పాటు అక్కడికి చేరుకున్నాను. ఖుబైబ్ రజి శాపంకు నా తండ్రి భయపడడాన్ని నేను గమనించాను. వారు నన్ను నేలపై పడుకోబెట్టుటకై చాలా బలంగా క్రిందికి లాగారు. నేను వీపు భాగంలో క్రింద పడిపోయాను. అలా ఒక్కసారిగా పడిపోవడం వలన నాకు చాలా బలమైన దెబ్బ తగిలింది. ఆ దెబ్బ యొక్క బాధను నేను చాలా కాలం వరకు అనుభవించాను.

మరొక కథనము ప్రకారంగా చూసినచో హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి తో పాటు హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ అన్సారీ రజిను పంపించడం జరిగింది. హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహానికి కాపాల కోసం ఉన్నటు వంటి ఖురైష్‌లు వారిని వెంబడించగా హజ్రత్ జబ్బార్ రజి మృతదేహాన్ని నదిలోకి విసిరివేశారు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఖుబైబ్ రజి మృతదేహాన్ని అవిశ్వాసుల నుండి మాయం చేశాడు.

ఇప్పుడు నేను దుఆలవైపు శ్రద్ధను కల్పించాలనుకుంటున్నాను. ఫలస్తీనీయుల కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయండి!.....అమాయక ఫలస్తీనీయులకు విముక్తి కల్గించుగాకా!. అదే విధముగా స్వీడన్‌కు చెందిన ప్రజల కోసం దుఆలు చేయండి. అక్కడ తమ జాతి ప్రజలే తమ జాతి మిగిలిన ప్రజానికాన్ని చంపుకుంటున్నారు. ముసల్మానులే ముసల్మానులను చంపుకుంటున్నారు. అల్లాహ్ తాలా వారికి వివేకాన్ని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలా ఆగ్రహానికి బలికాకుందురు గాకా!. అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుదురు గాకా!. వీరు ముసల్మానులుగా పిలువబడుచున్నారు కావున అందుకు అనుగుణముగా ఆచరించుదురు గాకా!.

యమన్‌లో బంధించబడిన వారి కొరకు దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి విడుదల కోసం తగిన సామాగ్రిని ఏర్పాటు చేయుగాకా!.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. అక్కడి పరిస్థితులు కూడ తలక్రిందులు అవుతున్నాయి. ఒకవైపు పండుగా సమీపిస్తున్నది. మౌల్వీలు ఈ రోజులలో ఇంకా రెచ్చిపోతుంటారు. అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీయుడిని వారి దుష్టత్వంల నుండి కాపాడుగాకా!, ఖైదీ చేయబడిన వారిని త్వరగా విడిపించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 31 మే 2024, (31 హిజ్రత్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఒక యుద్ధ ప్రస్తావనలో హజ్రత్ ఖుబైబ్ రజి వీరమరణం పొందిన విషయాన్ని ప్రస్తావించుతున్నాను. ఈ క్రమంలో మరిన్ని వివరాలు ఈ విధముగా గలవు. కర్రపై కట్టివేసి హతమార్చిన వారిలో వీరు మొదటి అనుచరులు. అనగా సిలువపై కట్టివేసి వారిని హతమార్చినారు. అల్లామా ఇబ్నే అసీర్ జజ్రీ ఇలా వ్రాసారు. అల్లాహ్ మార్గంలో సిలువపై ఎక్కించబడిన మొట్ట మొదటి అనుచరుడు హజ్రత్ ఖుబైబ్ రజి.

**(ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పేజి 156, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు హజ్రత్ ఖుబైబ్ రజితో " నీవు ఇస్లాంను విడిచి పెట్టినచో మేము నీ దారికి అడ్డురాము కాని నీవు ఒకవేళ విడిచిపెట్టనిచో మేము నిన్ను హతమార్చుతాము " అని అన్నారు. అందుకు హజ్రత్ ఖుబైబ్ రజి వారితో ఇలా అన్నారు.

" అల్లాహ్ మార్గంలో నేను హత్య చేయబడడం సాధారణ విషయం." ఆ తరువాత ఇలా దుఆ చేశారు. " ఓ అల్లాహ్! నా సలాంను నీ ప్రవక్తకు చేరవేయునట్టి వ్యక్తి ఎవరు ఇక్కడ లేరు. కావున నీవే స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా సలాంలను తెల్పుము. ఇక్కడ మాతో వ్యవహరిస్తున్న విషయాన్ని కూడ హుజూర్ (స)కు తెలియజేయుము." **(సీరత్ హలబియా, సంపుటి 3, పేజి 235, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజి ఇలా ఉల్లేఖించారు. ఒకరోజు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించు సమయంలో ఏర్పడునట్టి స్థితి ఏర్పడినది. ఆ సమయంలో హుజూర్ (స) వఅలైహి స్సలాము వ రహ్మతుల్లాహి వబర్ కాతుహు అని పలుకుచుండగా మేము విన్నాము. అనగా వారిపై కూడ శాంతి కల్గుగాకా! అల్లాహ్ కరుణ మరియు శుభములు వర్షించును గాకా!. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఏర్పడిన దైవవాణి స్థితి దూరమైన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. జిబ్రాయీల్ వచ్చాడు, నాకు ఖుబైబ్ రజి సలాంను తెల్పినాడు. ఖురైష్‌లు ఖుబైబ్ రజిను హతమార్చినారు.

కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఖుబైబ్ రజిను హతమార్చు టకు ముందు, ఎవరి తండ్రులు, తాతలు బదర్ యుద్ధంలో హతులైనారో వారికి చెందిన 40 మందిని ఖురైష్‌లు పిలిపించారు. వారిలో ప్రతి ఒక్కరికి ఒక భర్చీని ఇచ్చారు. ఆపై హజ్రత్ ఖుబైబ్ రజిను చూపిస్తూ, ఇతడే మీ తండ్రులను, తాతలను హతమార్చినాడని వారితో అన్నారు. **(సీరత్ హలబియ సంపుటి 3, పేజి 236, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

అందువలన వారు హజ్రత్ ఖుబైబ్ రజిను తమ భర్చీలతో పొడవడం ప్రారంభించారు. దాని వలన హజ్రత్ ఖుబైబ్ రజికు సిలువపై చాలా బాధకల్గింది. నిస్సహాయ స్థితిలో వారి ముఖము కాబా వైపు పడిపోయింది. అందుకు వారు రజి ఇలా అన్నారు. "నా ముఖమును తన ఖిబ్లావైపు త్రిప్పుకున్న మరియు తన కోసం నన్ను ఇష్టపడిన ఆ అల్లాహ్‌కే సకల సంకీర్తనలు". ఆ తరువాత అన్యారాధులు హజ్రత్ ఖుబైబ్ రజిను హతమార్చినారు. **(సబీలుల్ హుదా సంపుటి 6, పేజి 44, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

దీని ద్వారా తెలియునదేమనగా, అన్యారాధులు ముందుగా హజ్రత్ ఖుబైబ్ రజిను భర్చీలతో పొడిచి చిత్రహింసలకు గురి చేవారు. ఆ తరువాత హత్యచేశారు. కాని బుఖారికి చెందిన కథనాల ద్వారా తెలియునదేమనగా, హజ్రత్ ఖుబైబ్ రజి తమ పద్యాన్ని పూర్తిగా చదివిన తరువాత ఉఖ్బా బిన్ హారిస్ వారి రజి వద్దకు వచ్చి, వారిని అనగా హజ్రత్ ఖుబైబ్ రజిను హతమార్చినాడు.

**(సహీ బుఖారి, కితాబుల్ మఘాజీ, బాబ్ ఘజ్వతుర్రజీఈ.. హదీస్ 4086)**

ఉక్బా బిన్ హారిస్ ను అబూ సిర్వా అని కూడ పిలుస్తారు. మరికొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. అబూ సిర్వా ఉక్బా బిన్ హారిస్ ఆ సమయంలో బాలుడిగా ఉన్నాడు. అయినా కూడ అతని చేతికి భర్చీని ఇచ్చారు. కాని భర్చీతో దాడి మాత్రం అబూ మైసర అబ్దరీ చేశాడు. అనగా ప్రతీకారం తీర్చుకోవడం కోసంఆ బాలుడి చేతికి భర్చీ ఇచ్చినప్పటికి ఆ భర్చీపై బలాన్ని మరొక పెద్ద వ్యక్తి ప్రయోగించాడు. కొందరు ఉలమాలు అబూ సిర్వాను వేరు వ్యక్తిగా ప్రస్తావించి, ఉక్బాబిన్ హారిస్‌ను అతని సోదరుడిగా పేర్కొన్నారు. అబూ మైసర దాడి చేసినప్పుడు ఆ దాడి విజయవంతం కాలేదు. అందువలన అబూ సిర్వా ముందుకు వచ్చి ఆ భర్చీని పట్టుకొని హజ్రత్ ఖుబైబ్ రజిను హతమార్చినాడు. మక్కా విజయం సాధించిన

తరువాత ఉక్బా బిన్ హారిస్ ఇస్లాంను స్వీకరించాడు. కావున అతడే ఇలా తెలిపాడు. నేను చిన్నతనంలో ఉండగా అబూ మైసర నా చేతికి భర్చీని లేదా ఈటెను ఇచ్చాడు. ఆపై స్వయముగా నా చేతులను పట్టుకొని ఖుబైబ్ రజిను హతమార్చినాడు.

**(దాయిరే మాఅరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 148-149, ప్రచురణ బజమే ఇక్బాల్ లాహోర్)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా వ్రాసారు. “ ఖురైష్‌ల నాయకుల గుండెలో రగులుతున్న ప్రతీకారపు జ్వాలల ముందు కరుణా, క్షమాపణ అనే గుణాల ప్రశ్న తలెత్తని పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలోనే చాలా రోజులు గడవక ముందే బనూ హారిస్ మరియు ఇతర ఖురైష్ నాయకులకు చెందిన ప్రజలు హజ్రత్ ఖుబైబ్ రజిను హత్య చేయుటకు మరియు వారి మరణంపై ఉత్సాహాలు జరుపుకోవడం కోసం ఒక విశాల మైదానంలోకి తీసుకవెళ్ళారు. ఖుబైబ్ రజికు మరణ వార్త తెలియగానే మరణించుటకు ముందు రెండు రకాతుల నమాజ్ చదువుటకు అనుమతించాలని వేడుకున్నారు. ఇస్లామీయ నమాజ్ దృశ్యాలను కూడ తమాషాగా పరిగణించాలని భావించిన ఖురైష్‌లు వారికి నమాజ్ చదువుకొనుటకు అనుమతించారు. హజ్రత్ ఖుబైబ్ రజి ఎంతో భక్తి శ్రద్ధలతో రెండు రకాతుల నమాజ్‌ను చదివారు. నమాజ్‌ను పూర్తి చేసుకున్న తరువాత ఖురైష్‌లతో ఇలా అన్నారు.

“ నేను సుదీర్ఘమైన నమాజ్‌ను చదువాలని భావించాను. కాని నేను ఎక్కడ మృత్యుభయంతో నమాజ్‌ను సుదీర్ఘం చేస్తున్నాను అని మీరు భావిస్తారో అనే భయంతో నేను నమాజ్‌ను సంక్షిప్తంగానే చదివాను.”

ఆ తరువాత ఖుబైబ్ రజి ఈ క్రింది పంక్తులను చదువుతూ ముందుకు వాలిపోయారు.

**వమా అన్ ఉబాలీ హీన ఉఖ్తలు ముస్‌లిమన్**
**అలా అయ్యి షిఖ్ఖిన్ కాన లిల్లాహి మస్‌ర ఈ**
**వా జాలిక ఫీ జాతిల్ ఇలాహి వ ఇన్ య్యషాఅ**
**యుబారిక్ అలా అవ్‌సాలి షల్‌విన్ ముమజ్జ ఈ**

అనగా “ నేను అల్లాహ్ మార్గంలో ఒక ముసల్మానుడిగా హత్య చేయబడుచున్నాను. కావున నాకు, నేను ఎటువైపు తిరిగి పడుతానో అనే ఎలాంటి చింతన లేదు. ఇదంతయు అల్లాహ్ కొరకే. ఒకవేళ నా అల్లాహ్ కోరుకున్నచో ముక్కలు ముక్కలుగా చేయబడిన నా శరీరపు భాగాలలో కూడ శుభములను కురిపిస్తాడు.”

బహుశా ఖుబైబ్ రజి గారి నాలుకపై ఈ చివరి పంక్తులు ఉచ్చరించబడుతుండగానే ఉక్బా బిన్ హారిస్ ముందుకు వచ్చి దాడి చేశాడు. ఫలితముగా ఈ ప్రవక్త ప్రేమికుడు తమ ప్రాణాలను విడిచి మట్టిలో కలిసాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖురైష్‌లు హజ్రత్ ఖుబైబ్ రజిను ఒక చెట్టుకొమ్మకు వ్రేలాడదీశారు. ఆపై ఈటలతో పొడిచి పొడిచి చంపివేశారు. ” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 515)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఆంశమును ఈ విధముగా పేర్కొన్నారు. “ వారి రజిను హత్యచేయు సమయం దగ్గర పడినప్పుడు హజ్రత్ ఖుబైబ్ రజి వారితో “ నన్ను రెండు రకాతుల నమాజ్ చదువుకోనివ్వండి” అని అన్నారు. ఖురైష్‌లు వారి కోరికకు సరే అన్నారు. హజ్రత్ ఖుబైబ్ రజి వారందరి ముందు ఈ ప్రపంచంలో చివరి సారిగా తమ అల్లాహ్‌ను ప్రార్థించుకున్నారు. నమాజ్ పూర్తి అయినా తరువాత వారు రజి ఇలా అన్నారు. నేను నా నమాజ్‌ను సుదీర్ఘముగా చదువాలనుకున్నాను. కాని నేను మృత్యు భయంతోనే ఇలా సుదీర్ఘముగా నమాజ్ చదువుతున్నాను అని మీరు ఎక్కడ భావిస్తారో అని ఆలోచనలతో విరమించుకున్నాను. ఆ తరువాత వారు రజి తమ తలను ముందుకు వాల్చుతూ ఈ పంక్తులను పఠించారు.

**వలస్‌తు ఉబాలీ హీన ఉఖ్తలు ముస్‌లిమన్**
**అలా అయ్యి షిఖ్ఖిన్ కాన లిల్లాహి మస్‌ర ఈ**
**వా జాలిక ఫీ జాతిల్ ఇలాహి వ ఇన్ య్యషాఅ**
**యుబారిక్ అలా అవ్‌సాలి షల్‌విన్ ముమజ్జ ఈ**

అనగా “ నేను అల్లాహ్ మార్గంలో ఒక ముసల్మానుడిగా హత్య చేయబడుచున్నాను. కావున నాకు, నేను ఎటువైపు తిరిగి పడుతానో అనే ఎలాంటి చింతన లేదు. ఇదంతయు అల్లాహ్ కొరకే. ఒకవేళ నా అల్లాహ్ కోరుకున్నచో ముక్కలు ముక్కలుగా చేయబడిన నా శరీరపు భాగాలలో కూడ శుభములను కురిపిస్తాడు.” ఖుబైబ్ రజి తమ పంక్తులను పూర్తి చేస్తుండగానే నరహంతకుడి ఖడ్గము వారి రజి మెడపై పడింది. అలా వారి రజి తల మట్టిలో కలిసిపోయింది.

**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 262)**

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా తెలిపారు. మృత్యువుకు ముందు రెండు రకాతుల నమాజ్‌ను చదివే సాంప్రదాయమును హజ్రత్ ఖుబైబ్ రజి ప్రారంభించారు. **(సహీ బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వాతు రజీ ఈ... హదీస్ 4086)**

హజ్రత్ ఖుబాబ్ రజి శత్రువుల కోసం ఒక దుఆ చేశారు. ఆ దుఆ ఏ విధముగా పూర్తి గావించబడింది?.

ఈ ఆంశంను గూర్చి బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ ఉస్కాలాని గారు రజీఈ యుద్ధంకు చెందిన హదీస్‌ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు. ఖుబైబ్ రజి వీరమరణం పొందుతున్నప్పుడు ఈ విధముగా దుఆ చేశారు. అల్లాహుమ్మా అహ్‌సిహిం అదదన్ అనగా ఓ అల్లాహ్! ఈ శత్రువులను లెక్కించి పెట్టుకో. ఈ నా శత్రువులను లెక్కించి పెట్టుకో, తద్వారా వీరి నుండి ప్రతీకారం తీర్చుకోవచ్చును. మరొక కథనములో ఆ దుఆతో పాటు ఈ విధమైన పదాలు కూడ గలవు. **వఖ్‌తుల్‌హుం బదదన్ వలా తుబ్‌ఖి మిన్‌హుం అహదన్** అనగా వారిలో ఒక్కొక్కరిని పట్టుకొని చంపివెయ్యుము. వారిలో ఏ ఒక్కరిని వదిలివేయకుము.

హజ్రత్ ఖుబైబ్ రజిను హత్యచేయుటకు బలిపీఠం వద్దకు తీసుకవెళ్ళినప్పుడు వారు ఈ విధముగా దుఆ చేశారు. **అల్లాహుమ్మా అహ్‌సిహిం అదదన్ వఖ్‌తుల్ హుం బదదన్** అవిశ్వాసులు ఆ దుఆను **“అనగా ఓ అల్లాహ్! వీరిని లెక్కపెట్టి గుర్తుంచుకొనుము. వారిలో ప్రతి ఒక్కరిని పట్టుకొని హత్యచేయుము”** ను విన్నప్పుడు భయంతో నేలపై పడుకున్నారు. మరల ఇలా తెలిపారు. ఒక సంవత్సర కాలం పూర్తి కాకముందే హజ్రత్ ఖుబైబ్ రజిను హత్య చేసిన వారిలో నేలపై పడుకున్న వారు మినహా మిగిలిన వారందరు ప్రాణాలు కోల్పోయారు. అందరు నాశనమైపోయారు. **(ఫతహుల్ బారీ, షరఅ సహీ బుఖారి, భాగం 7, పేజి 443, దారుల్ రియాన్ లిత్తరాసిల్ ఖాహిరతు 1986)**

మొత్తానికి ఒక సంవత్సరం కాలం పూర్తి కాకముందే అందరికి అందరు నాశనమైనట్లుగా ఇతర ఏ కథనాల ద్వారా నిరూపించబడలేదు. హాc వారిలో అధికులు మృతి చెందినట్లు చెప్పుకోవడం జరుగుతుంది. లేదా అధికులు చంపబడ్డారు లేదా మక్కా విజయం నాటికి బహుశా అందరు ఇస్లాంను స్వీకరించి ఉండవచ్చును. మొత్తానికి హజ్రత్ ఖుబైబ్ రజిగారి దుఆ చాలా గొప్పగా పూర్తిగావించబడింది. కొందరు నరకానికి వెళ్ళారు. మిగిలిన వారికి ఇస్లాంను స్వీకరించు భాగ్యము లభించినది.

ఒక జీవిత రచయిత ఈ విధముగా వ్రాసినాడు. ఖుబైబ్ రజి గారి నోటి వెంట వెలువడిన దుఆ పదాలను విన్న అన్యారాధులు భయంతో కంపించారు. ఖుబైబ్ రజి గారి ఈ శాపం వృధా కాదని వారికి గట్టి నమ్మకం ఉండేది. హారిస్ బిన్ బర్సా అక్కడే ఉన్నాడు. అప్పటి వరకు అతడు ఇస్లాంను స్వీకరించలేదు. వారు తెల్పిన ప్రకారంగా చూసినచో ఖుబైబ్ రజి శాపంను వినగానే ఇక ఆ శాపం వారిలో ఏ ఒక్కరిని విడిచిపెట్టదని నాకు నమ్మకం కల్గింది. ఈ కారణం చేతనే ఈ శాపంతో కూడిన పదాలను వినగానే అక్కడ ఉన్నటు వంటి అవిశ్వాసులు మరియు అన్యారాధులలో కొందరు తమ చెవులలో వ్రెల్లు వేసుకోని అక్కడి నుండి పారిపోయారు. మరికొందరు ప్రజల వెనుకాల దాక్కున్నారు. అనగా శాపం నుండి కాపాడుకోవడం కోసం తమ సాంప్రదాయం ప్రకారం ఇతరుల వెనకాల దాక్కున్నారు. ఇంకా కొందరు చెట్ల చాటున దాక్కున్నారు. మిగిలిన వారు నేలపై పడుకున్నారు. అలా ఈ శాపం నుండి తప్పించుకోవచ్చని వారి అభిప్రాయం. వారిలో ప్రాచుర్యం పొందిన ఆంశం ఏమిటనగా ఒకవేళ ఎవరైన ఎవరినైన శపించినచో శపించ బడిన వారు నేలపై పడుకున్నచో ఆ శాపం పని చేయదని వారి నమ్మకం.

హజ్రత్ ముఆవియా బిన్ అబూసుఫ్యాన్ రజి తన మరియు తన తండ్రి ఇస్లాం స్వీకరించుటకు ముందు జరిగిన ఒక ఘటనను ఈ విధముగా ప్రస్తావించారు. ఇతర ప్రజల వలే నేను కూడ నా తండ్రితో పాటు అక్కడికి చేరుకున్నాను. ఖుబైబ్ రజి శాపంకు నా తండ్రి భయపడడాన్ని నేను గమనించాను. వారు నన్ను నేలపై పడుకోబెట్టుటకై చాలా బలంగా క్రిందికి లాగారు. నేను వీపు భాగంలో క్రింద పడిపోయాను. అలా ఒక్కసారిగా పడిపోవడం వలన నాకు చాలా బలమైన దెబ్బ తగిలింది. ఆ దెబ్బ యొక్క బాధను నేను చాలా కాలం వరకు అనుభవించాను. హుబైజ్ బిన్ అబ్దుల్ ఉజ్జా గారు మక్కా విజయం పొందిన సంవత్సరం ఇస్లాంను స్వీకరించారు. వారు ఇలా తెలిపారు. హజ్రత్ ఖుబైబ్ రజి గారు శపించగానే నేను

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



వెంటనే నా చేతి వ్రేళ్లను నా చెవులలో వేసుకున్నాను. ఆపై వారి శపించు పదాలు ఎక్కడ నా చెవిలో పడుతాయో అని నేను భయపడుతూ అక్కడి నుండి పారిపోయాను. హకీం బిన్ హిజం ఇలా తెలిపారు. నేను హజ్రత్ ఖుబైబ్ రజి శాపంకు భయపడి చెట్ల వెనకాల దాక్కున్నాను. జుబైర్ బిన్ ముత్ఇమ్ ఇలా తెలిపారు. ఆ రోజున నేను హజ్రత్ ఖుబైబ్ రజి శాపంను తట్టుకునే సహాసం చేయలేదు. అందువలన భయంతో నేను ప్రజల వెనకాల దాక్కున్నాను. నౌఫిల్ బిన్ ముఆవియా దీలి మక్కా విజయం రోజున ఇస్లాంను స్వీకరించారు. వారు కూడ ఇలా తెలిపారు. ఆ రోజున ఖుబైబ్ రజి శపిస్తుండగా నేను అక్కడే ఉన్నాను. వారి శాపం కారణంగా అక్కడ ఉన్నటు వంటి వారిలో ఏ ఒక్కరు కూడ ప్రాణాలతో మిగలరని నాకు నమ్మకం కల్గింది. నేను నిలబడి ఉన్నాను. వారి శాపంకు భయపడి క్రిందపడిపోయాను. నేలపై పడుకున్నాను. ఈ శాపంను గూర్చి ఖురైష్‌లలో చాలా చర్చ జరిగింది. ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ రోజుల వరకు అన్ని సమూహాలలో ఖుబైబ్ రజి శాపం యొక్క భయభ్రాంతులే కనిపించసాగాయి. ఆ శాపంను గూర్చి రకరకాల చర్చలు జరిగాయి.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 6, పేజి 470-471, ప్రచురణ దారుస్సలాం రియాజ్ హిజ్రి 1434)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. “ ఆ సమూహంలో సయీద్ బిన్ ఆమీర్ అనే వ్యక్తి కూడ ఉన్నాడు. ఈ వ్యక్తి తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించాడు. హజ్రత్ ఉమర్ రజి గారి ఖిలాఫత్ కాలం నాటి వరకు ఆ వ్యక్తి పరిస్థితి ఎలా ఉండేదనగా, ఆ వ్యక్తికి హజ్రత్ ఖుబైబ్ రజి ఘటన ఎప్పుడు గుర్తుకు వచ్చినా కూడ అతడు సృహ కోల్పోయి క్రిందపడిపోయేవారు. ” **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 515-516)**

ఇప్పుడు ప్రస్తావించబడిన సయీద్ విన్ ఆమీర్ ను గూర్చి మరికొన్ని వివరాలు ఇలా లభిస్తాయి. హజ్రత్ ఉమర్ రజి తమ ఖిలాఫత్ కాలంలో సిరియాకు చెందిన ఒక ప్రాంతానికి వారిని చందా సేకరులుగా నియమించారు. ఈ క్రమంలో కొన్ని సార్లు వారు ప్రజల మధ్యనే సృహ కోల్పోయి పడిపోయేవారు. ప్రజలు హజ్రత్ ఉమర్ రజితో మీరు ఒక అనారోగ్య వ్యక్తిని మాపై చందా సేకరులుగా నియమించారు కదా! అని ఫిర్యాదు చేసేవారు. ఒకసారి వారు రజి హజ్రత్ ఉమర్ రజిను కలవడానికి వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ రజి వారితో ఓ సయీద్! నీకు ఏమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయా? అని అడిగారు. అందుకు సయీద్ రజి గారు ఓ అమీరుల్ మోమినీన్! నాకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు. వాస్తవం ఏమిటనగా హజ్రత్ ఖుబైబ్ రజిను హతమార్చుతున్నప్పుడు నేను అక్కడే ఉన్నాను. కావున హజ్రత్ ఖుబైబ్ రజి శపించిన పదాలు నాకు గుర్తుకు వచ్చిన ప్రతీసారి నేను సృహ కోల్పోతుంటాను. అని సమాధానం ఇచ్చారు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, జికర్ యౌము ర్రజీఈ ఫీ సున్నతి సలాసు, భాగం 2, పేజి 150, దారుల్ మాఅరుఫతు బేహ్‌రూత్ 2000)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖుబైబ్ రజి మృత దేహాన్ని కర్రపై నుండి క్రిందికి దింపుటకు ఒక బృంధాన్ని పంపిన విషయాన్ని గూర్చి ఇలా గలదు. కథనములో పేర్కొన్నట్లుగా ఖురైష్‌లు మృతదేహం కర్రపైనే వ్రేలాడుతూ ఉండాలని, అక్కడే కుళ్ళిపోవాలి, లేదా తరువాతనైన ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ఆ కర్రకు కాపాలాగా 40 మందిని నియమించారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిఖ్దాద్ రజి మరియు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిలను హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహాన్ని కర్రపై నుండి క్రిందికి దింపుటకు మక్కాకు పంపించారు. హుజూర్ (స) ఈ విషయాన్ని గూర్చిన సమాచారం అందినది. అల్లాహ్ తాలాయే బహుశా ఆ వార్తను తెల్పిఉంటాడు. మొత్తానికి మరొక కథనము ప్రకారంగా చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. మీలో ఎవరు ఖుబైబ్ రజిను కర్రపై నుండి క్రింది దింపుతారు. వారికొరకు స్వర్గము లభించును. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) నేను మరియు నా మిత్రుడైన మిఖ్దాద్ బిన్ అస్వద్‌లము ఈ పని చేస్తాము. ఆ తరువాత వీరు ఇరువురు హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహం ఉన్నటు వంటి ప్రాంతానికి వెళ్ళి చూడగా అక్కడ 40 మంది ఉన్నట్లుగా గుర్తించారు. కాని వారందరు మత్తులో ఉన్నారు. కావున వారు ఇరువురు హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహాన్ని క్రిందికి దింపారు. ఈ ఘటన హజ్రత్ ఖుబైబ్ రజి వీరమరణం పొందిన 40 రోజుల తరువాత జరిగింది. హజ్రత్ జుబైర్ రజి ఖుబైబ్ రజి మృతదేహాన్ని తమ గుర్రంపై వేసుకున్నారు. ఆ తరువాత ఇద్దరు నడుచుకుంటూ వెళ్ళారు. అవిశ్వాసులకు మత్తు దిగినప్పుడు చూడగా వారికి హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహం కనిపించలేదు. అందువలన వారు ఖురైష్‌లకు ఈ విషయాన్ని తెలియజేశారు. అందుకు వారు 70 మంది గుర్రపు స్వారీలు బయలుదేరినారు. వారిని వెంబడించుటకు మరికొంత మందిని కూడ పంపించారు. ఖురైష్‌కు చెందిన ఈ వ్యక్తులు ఆ ఇరువురు అనుచరులు సమీపంనకు చేరుకున్నప్పుడు హజ్రత్ జుబైర్ రజి హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహాన్ని నేలపై పడుకోబెట్టి తమ తలపాగను తీసి వారితో ఇలా అన్నారు. నేను జుబైర్ బిన్ అవామ్‌ను, ఇతడు నా మిత్రుడు మఖ్దాద్ బిన్ అస్వద్. మేము ఇరువురము బొబ్బిలి పులి వంటివారము. మేము మా పిల్లలను మా వెనకాల వదిలి వచ్చాము. ఒకవేళ మీరు కోరుకున్నచో బాణాలతో మేము మీకు స్వాగతం పలుకుతాము. ఇంకా కోరుకున్నచో మీపై ఖడ్గపు దాఢికి సిద్ధముగా ఉన్నాము. ఒకవేళ మీరు కోరుకున్నచో ఇక్కడి నుండే తిరిగి వెళ్ళిపోవచ్చును. అందుకు ఆ అన్యారాధులు అక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయారు. ఆ తరువాత హజ్రత్ జుబైర్ రజి క్రిందికి చూడగా హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహం మాయమైపోయింది. భూమియే వారిని మ్రింగినట్లుగా మాయమైపోయింది. అందువలన వారి రజికు బలీఉల్ అర్జి అని పేరు పడింది. అనగా భూమి మ్రింగిన వ్యక్తి అని అర్థం. మృతదేహం మాయమైన విధానంను తెల్పునట్టి ఇలాంటి కథనాలను చూసినచో ఆశ్చర్యమేస్తుంటుంది. కాని ఒక సరైన కథనము ఉన్నది. దానిని నేను తరువాత వినిపిస్తాను. మృతదేహం ఎలా మాయమైనది? అనే విషయం సరైనదిగా అనిపిస్తుంది. మొత్తానికి హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ రజిల పట్ల దేవదూతలు కూడ గర్వపడిన విషయాన్ని గూర్చి ఇలా గలదు. ఆ తరువాత హజ్రత్ జుబైర్ రజి మరియు హజ్రత్ మిఖ్దాద్ రజిలు మదీనాలో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో హజ్రత్ జిబ్రాయీల్ ఉన్నాడు. జిబ్రాయీల్ హుజూర్ (స) ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్! సల్లల్లాహు అలైహి వసల్లం మీ అనుచరులలో ఆ ఇద్దరు అనుచరులను చూసి దేవదూతలు కూడ గర్వపడుతున్నారు.

**(సీరత్ హలబియా, సంపుటి 3, పేజి 236, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(తారీఖుల్ ఖమీస్, సంపుటి 2, పేజి 254, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2009)**

జీవిత చరిత్రకు చెందిన గ్రంథాలలో హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహాన్ని తీసుకరావడం కోసం మరొక బృంధాన్ని పంపిన ప్రస్తావన కూడ గలదు. ఈ క్రమంలోనే ఒక కథనము ప్రకారంగా చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య రజిను గూడాచారిగా ఖురైష్‌ల వైపు పంపించారు. వారు ఇలా తెలిపారు. నేను హజ్రత్ ఖుబైబ్ రజిను వ్రేలాడదీసిన కర్ర వద్దకు వచ్చాను. నేను గూడాచారులకు భయపడసాగాను. నేను ఆ కర్రపైకి ఎక్కాను. నేను హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహాన్ని విప్పగా ఆ మృతదేహం నేలపైకి జారి పడింది. నేను కొంత సమయం వరకు దాక్కున్నాను. నేను నా వెనకాల అలికిడిని విన్నాను. నేను అటువైపు చూడగా అక్కడ హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహం కనిపించలేదు. భూమియే మ్రింగినట్లుగా ఉన్నది. నేటి వరకు వారి ఆనవాళ్ళు లభించలేదు. **(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 6, పేజి 45, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఇది కూడ కల్పితముగానే అనిపిస్తుంది. మొత్తానికి ఇలాంటి కథనాలను చారిత్ర గ్రంథాలలో పొందుపర్చినారు. మరొక కథనము ప్రకారంగా చూసినచో హజ్రత్ అమర్ బిన్ ఉమయ్య జమ్రీ రజి తో పాటు హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ అన్సారీ రజిను పంపించడం జరిగింది. హజ్రత్ ఖుబైబ్ రజి మృతదేహానికి కాపాల కోసం ఉన్నటు వంటి ఖురైష్‌లు వారిని వెంబడించగా హజ్రత్ జబ్బార్ రజి మృతదేహాన్ని నదిలోకి విసిరివేశారు. ఈ విధముగా అల్లాహ్ తాలా ఖుబైబ్ రజి మృతదేహాన్ని అవిశ్వాసుల నుండి మాయం చేశాడు. **(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 885, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)** మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా రకరకాల కథనాలు గలవు.

కొంత వరకు ఈ కథనము సరైనదిగా అనిపిస్తుంది. అనగా వారు వెంబడించినప్పుడు హజ్రత్ జబ్బార్ రజి మృతదేహాన్ని నదిలోకి విసిరివేశారు. నది ప్రవాహంలో ఆ మృతదేహం కొట్టుకపోయింది. నదిలో ప్రవహిస్తున్న నీరు మృతదేహాలను తన ప్రవాహంలో కలుపుకొని తీసుకవెళుతుంది.నీ విషయంలో కూడ అనేక కథనాల ప్రస్తావన గలదు. మొత్తానికి వారి మృతదేహం అవిశ్వాసుల చేతికి చిక్కలేదు. భూమియే మ్రింగినది అని, మాయమైపోయిందని అంటూ ఉంటారు. అందుకే వారికి బలీఉల్ అర్జి అనే పేరు వచ్చింది. వారి మృతదేహం

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

భూమిలో కలిసిపోయింది. అవిశ్వాసులు ఆ మృతదేహాన్ని ఏదో చేయాలనుకున్నారు కాని చేయలేక పోయారు. ఈ విధముగా అల్లాహ్ తాలా మృతదేహాన్ని అవమానించ కుండా కాపాడినాడు.

అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ తన ప్రియమైన వారిని కాపాడుతాడు. మృతదేహాలను సురక్షితముగా కాపాడిన ఎన్నో సందర్భాలు ఉన్నాయి. అనేకముగా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం కూడ నేను ఇలాంటి ఒక ఘటనను గూర్చి ప్రస్తావించాను. తేనటీగలు, కందిరీగల ద్వారా కూడ మృతదేహాన్ని కాపాడినాడు. అవమానం జరుగలేదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 353, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) మొత్తానికి వీరు అల్లాహ్ తాలా యొక్క ప్రేమను పొందినవారు. మరియు అల్లాహ్ కొరకు త్యాగాలు చేసినవారు. అల్లాహ్ తాలా కూడ వారిని గౌరవించాడు, మృతిచెందిన తరువాత కూడ వారి మృతదేహాన్ని కాపాడినాడు. ఈ యుద్ధ ప్రస్తావన ఇంతటితో ముగిసిపోయింది.

ఇప్పుడు నేను దుఆలవైపు శ్రద్దను కల్పించాలనుకుంటున్నాను. ఫలస్తీనీయుల కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయండి!. చాలా హద్దు మీరిపోయారు. రఫాను గూర్చి ముందుగా అమెరికా వారు అది మా సరిహద్దు అని ప్రకటించారు. కాని ఇప్పుడు మా యుద్ధం ఇంకా ముగియలేదు అని అంటున్నారు. వారి యుద్ధ సరిహద్దు ప్రామాణికం ఏమిటో అర్థం కావడం లేదు?. వారు ఎన్ని లక్షల మందిని చంపాలను కుంటున్నారో. వారిలో మరల చలనం వస్తుంది. అల్లాహ్ తాలా ఇట్టి దౌర్జన్యుల నుండి ప్రపంచానికి మోక్షాన్ని ప్రసాదించుగాకా!. అమాయక ఫలస్తీనీయులకు విముక్తి కల్గించుగాకా!. అదే విధముగా స్వీడన్‌కు చెందిన ప్రజల కోసం దుఆలు చేయండి. అక్కడ తమ జాతి ప్రజలే తమ జాతి మిగిలిన ప్రజానికాన్ని చంపుకుంటున్నారు. ముసల్మానులే ముసల్మానులను చంపుకుంటున్నారు. అల్లాహ్ తాలా వారికి వివేకాన్ని ప్రసాదించుగాకా!. అల్లాహ్ తాలా ఆగ్రహానికి బలికాకుందురు గాకా!. అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుదురు గాకా!. వీరు ముసల్మానులుగా పిలువబడుచున్నారు కావున అందుకు అనుగుణముగా ఆచరించుదురు గాకా!.

యమన్‌లో బంధించబడిన వారి కొరకు దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి విడుదల కోసం తగిన సామాగ్రిని ఏర్పాటు చేయుగాకా!.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం కూడ దుఆలు చేయండి. అక్కడి పరిస్థితులు కూడ తలక్రిందులు అవుతున్నాయి. ఒకవైపు పండుగా సమీపిస్తున్నది. మౌల్వీలు ఈ రోజులలో ఇంకా రెచ్చిపోతుంటారు. అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీయుడిని వారి దుష్టత్వంల నుండి కాపాడుగాకా!, ఖైదీ చేయబడిన వారిని త్వరగా విడిపించుగాకా!.

ఇప్పుడు నేను జుమా నమాజ్ తరువాత పరోక్ష జనాజ నమాజ్‌లను చదివిస్తాను. మొదటి జనాజ ఒక మురబ్బి సిల్‌సిలా గారిది. వీరి పేరు చౌద్రీ మునీర్ అహ్మద్ . వీరు ఎంటిఏ ఇంటర్నేషనల్ టెలీఫోర్ట్ అమెరికాలో డైరెక్టర్‌గా కొనసాగారు. కొన్ని రోజుల క్రితం వీరు 73 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వారి ముత్తాత (తల్లి గారి తాత) గారైన హజ్రత్ మౌల్వీ ఫజల్ దీన్ రజియల్లాహ్‌తాలా అన్‌హు గారి ద్వారా వచ్చింది. వీరి పేరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి 313 మంది అనుచరులలో పట్టికలో రెండవ స్థానంలో ఉన్నది. చౌద్రీ మునీర్ గారు 1978లో జామిఅ అహ్మదియ్య నుండి షాహిద్ డిగ్రి పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆ తరువాత పాకిస్తాన్‌లో అనేక చోట్ల మురబ్బిగా సేవలందిచు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య (అహ్మదీయ్య యువకుల సంఘ) కేంద్రీయ కార్యాలయములో కార్యదర్శిగా సేవలందించు భాగ్యమును పొందారు. 1981లో అమెరికాకు పంపించడం జరిగింది. 1990 వరకు అక్కడే ఉన్నారు. ఆ తరువాత తిరిగి వచ్చారు. మరల 1994లో అమెరికాకు వెళ్ళిపోయారు. అలా తుది శ్వాస వరకు అమెరికాలోనే ఉంటూ, జమాఅత్‌కు సేవలందించారు. వీరు ఎంటిఏ టెలీఫోర్ట్ అమెరికా స్థాపనలో కీలక పాత్రను పోషించారు. గతంలో అక్కడ కేవలం ట్రాన్సిమీట్ చేయుటకై కేవలం ఒక చిన్నపాటి స్టూడియో ఉండేది. ఆ తరువాత ఆ స్టూడియోలో విస్తరణ కొనసాగింది. ఆ తరువాత ఉత్తర, దక్షణ అమెరికాల కోసం వేరు వేరు సభ్యులతో కూడిన ఒక శాఖను ప్రారంభించడం జరిగింది. అక్కడ నేను వారిని ఎంటి.ఏ డైరెక్టర్‌గా నియమించాను. ఎంతో కృషి చేస్తూ, ఎంతో అంకిత భావంతో చాలా గొప్పగా టెక్నికల్ స్కిల్స్‌ను నేర్చుకున్నారు. వారు వాటిని ప్రత్యేకముగా నేర్చుకోలేదు. ప్రాపంచిక బోధనల ద్వార నేర్చుకోలేదు. అనగా ప్రత్యేకించి ఏదో డిగ్రి చేసి వాటిని నేర్చుకోలేదు. వారికి పని చేయాలనే ఉత్సాహం ఉన్నది. అందుకే వారే స్వయముగా నేర్చుకున్నారు. ఆ టెలీఫోర్ట్‌ను వారు చాలా గొప్పగా నడిపించారు. అన్ని విధాలుగా వారు ఆ స్టూడియోకు టెక్నికల్‌గా తీర్చిదిద్దారు. వారి జ్ఞాపకార్థం వారి భార్యతో పాటు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తేలు ఉన్నారు. వారి పిల్లలు ఇలా తెలిపారు. ఎల్లప్పుడు అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని కల్గియుండేవారు. కష్టాల సమయంలో దుఆలవైపు ప్రత్యేక శ్రద్ధను చూపించేవారు. సామాగ్రిని ఉపయోగిస్తూ వ్యవహారాన్ని అల్లాహ్‌కు అప్పగించుము అని ఎల్లప్పుడు నచ్చజెప్పేవారు. ఆతిథ్య స్వభావం వారిలో చాలా ఎక్కువగా ఉండేది. అతిథులకోసం వారి ఇళ్ళు ఎల్లప్పుడు తెరిచి ఉండేది. ఖిలాఫత్‌తో ముడిపడి ఉండాలని పిల్లలకు ఎల్లప్పుడు నచ్చజెప్పేవారు. తనకు ఉన్నటు వంటి తెలివి తేటలన్నింటిని ఎంటిఏ కోసం ఉపయోగించేవారు. వారు వివిధ సమయాలలో అనారోగ్యానికి గురైనారు. చాలా కాలం నుండి చాలా సమయాల్లో అన్యారోగ్యానికి గురి అయ్యేవారు. ఆ సమయంలో ఆసుపత్రిలో కూడ ఎంటిఏకు చెందిన పని చేసేవారు. మొత్తానికి ఒక జీవిత సమర్పితునికి గొప్ప ఉ దాహరణగా నిలిచారు.

అమెరికాకు చెందిన అమీర్ జమాఅత్ మిర్జా మఘ్ఫూర్ అహ్మద్ గారు ఇలా వ్రాసారు. వీరిలో ఉన్నటు వంటి విశిష్టత ఏమిటనగా, వీరు కేవలం తన శాఖనే తీర్చదిద్దడం కోసమే కృషిచేయడం, శ్రమించడం కాకుండా తమ సమయాన్ని మరియు విజ్ఞానమును జమాఅత్‌కు చెందిన ఇతర కార్యక్రమాల కోసం ఖర్చుచేయుటకు ఏ మాత్రం వెనుకాడేవారు కాదు. కొన్ని జమాఅత్ కార్యక్రమాలలో వీరు ఎంతో ఉత్సాహం మరియు ఆసక్తితో ఈ భవధీయుడికి కూడ సహకరించాడు. ఒకవేళ జమాఅత్ ప్రయోజనాల కోసం వారి అనుభవం అవసరమున్నట్లు తెలిసినచో వారే స్వయముగా జమాఅత్ వ్యవస్థతో సంప్రదింపులు జరిపేవారు. ఆపై అందుకు అనుగుణముగా సూచనలు చేసేవారు. జమాఅత్ వ్యవస్థకు పూర్తి సహాయ సహకారములు అందించేవారు. ఇట్టి ప్రాధాన్యత కూడ వారి మాటల ద్వారా పనుల ద్వారా స్పష్టముగా అర్థమవుతుంది. ఖిలాఫత్ పట్ల పూర్తి అంకిత భావం, వినయం, విధేయతను ప్రదర్శించేవారు. వర్తమాన ఖలీఫా గారి సూచనలను అర్థం చేసుకోని అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉ ండేవారు. మరల ఇలా తెలిపారు. ఖలీఫతుల్ మసీహ్ గారి ఆకాంక్ష మరియు నమ్మకం ప్రకారం పూర్తి శ్రద్ధతో వారు ఆచరించడాన్ని నేను ఎల్లప్పుడు చూశాను.

బుకీనాఫాసూకు చెందిన అమీర్ జమాఅత్ ఇలా తెలిపారు. మృతుడు అమీర్ జమాఅత్‌కు చాలా ప్రియమైనవారు. బాల్యపు ఒక ఘటన చాలా పేరుగాంచినది. మృతుడు కొన్ని నెలల పసికందుగా ఉన్నప్పుడు తీవ్ర అనారోగ్యానికి గురైనాడు. చివరి క్షణాలుగా భావించసాగారు. ఆ రోజులలో మౌలాన గులాం రసూలు రాజీకి గారు వారి ప్రాంతంలో నివాసం ఉండేవారు. మృతుని తల్లి మృతుడి అనారోగ్యం కారణంగా తీవ్ర ఆందోళనకు గురై మౌల్వీ సాహెబ్ గారి వద్దకు తీసుకవెళ్ళారు. ఆపై మౌల్వీ సాహెబ్ ఒడిలో వేస్తూ మౌల్వీ ఈ పిల్లవాడు అయిపోయాడు అని పలికింది. ఆపై ఏడ్వసాగింది. మౌల్వీ సాహెబ్ ఆ పసికందును ఎత్తుకొని ఇలా అన్నారు. బాగుపడును. అల్లాహ్‌కు అంకితం చేయుము అని అన్నారు. అలా మృతుడు బాల్యంలోనే అంకితమైనారు. అక్కడ తల్లి నేను అంకితం చేస్తానని వాగ్దానం చేసింది. మృతుడు కూడ స్వయముగా నాతో ఇలా అన్నాడు. మీర్ సాహెబ్ గారు సలహా ఇచ్చారు. ఎందుకనగా నేను చదువులో అంతబాగా రాణించేవాడిని కాదు. అసెంబ్లీ సమయంలో ఫాతిహా అధ్యాయమును చదవమని సూచించారు. అందుకు నేను నిరంతరం చదివేవాడిని.

శంషాద్ నాసిర్ మురబ్బి గారు ఇలా తెలిపారు. సుమారుగా అందరు వారిలోని ఈ ప్రత్యేకతలనే వ్రాసారు. అనగా ఖిలాఫత్ ఆదేశాలను పూర్తి వినయ, విధేయతతో పాటించేవారు. చాలా కాలం నుండి అనారోగ్యముగా ఉన్నప్పటికి కూడ ఎన్నడు ఎవరికి అనారోగ్యంను గూర్చి చెప్పలేదు. వారు బాధ పడుతున్నట్లుగా కూడ ఎవరికి తెలియనివ్వలేదు. ఎల్లప్పుడు తన పనిలో తాను నిమగ్నమై ఉండేవారు. చాలా కృషితో తమ పని తాము చేసుకునేవారు. అన్ని రకాల వ్యవహారములలో వారికి చాలా అనుభవం ఉన్నది. ప్రతి విషయాన్ని లోతుగా అధ్యాయణం చేసేవారు. ఆపై మురబ్బీలకు కూడ మార్గదర్శకాలు ఇచ్చేవారు. చాలా గొప్ప నిర్వాహకుడు. తోటి వారితో చాలా మృదు స్వభావంతో వ్యవహరించేవారు. వారిలో ఆతిథ్య లక్షణం కూడ గలదు. కేవలం పిల్లలే కాకుండా అన్యులు కూడ ఈ విషయాలను గ్రహించారు. ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరించడం వారి ప్రత్యేకత. చాలా నెమ్మదస్తులు, కాని సాహసోపేతంగా పని చేసేవారు. అల్లాహ్ తాలా వారి మేథస్సులో చిత్రవిచిత్రమైన సామర్థ్యములను సృష్టించాడు. వారు మురబ్బి అయినా కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహు రాబేహ్ రహ్మహుల్లాహు తాలా గారు వారిని అర్త్ స్టేషన్ భాధ్యతలపై నియమించినప్పుడు ప్రతి పనిని చాలా లోతుగా అధ్యాయణం చేసి చేసేవారు. ఆపై ఆ పనిని ఉన్నతమైన స్థాయికి తీసుకవెళ్ళేవారు.

కార్యక్రమాలను అమెరికా మొత్తం ప్రసారాలు చేయడం కోసం నూతన డిష్‌ను ఏర్పాటు చేయు కార్యక్రమములో సంబంధిత శాఖనుండి అనుమతి తీసుకోవలసి వచ్చింది. ఆ సమయంలో ఆ శాఖ కార్యాలయం నుండి ఒక ఇన్స్‌పెక్టర్ వచ్చి, పరిశీలించి అనుమతిని నిరాకరించాడు, ఫారంపై సంతకం చేయలేదు. అప్పుడు వారు ఆ విషయాన్ని తెల్పుచూ నాకు లేఖ వ్రాసారు. అందుకు నేను మీరు ప్రయత్నిస్తుండండి, అల్లాహ్ తాలా సహాయం అందించును అని తెలిపాను. కొన్ని రోజుల తరువాత ఆ శాఖ కార్యాలయం నుండి మరొక ఇన్స్‌పెక్టర్ వచ్చాడు. అతడు ఘూనాకు చెందినవాడు. అతడు జమాఅత్ పేరు వినగానే “ నేను అహ్మదియ్య జమాఅత్ పాఠశాలలోనే చదివాను ” తెలిపి, అతడు అక్కడే వెంటనే సంతకం చేశాడు. అలా అనుమతి లభించింది. ఇది కూడ అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక సహాయం. వారి ప్రయత్నం మరియు దుఆల వలన అల్లాహ్ తాలా కూడ ఆ పనిని సులువుగా పూర్తి చేశాడు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్** తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9. Thursday, 10 OCT - 07 NOV 2024 Issue No 41 - 45.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

సురీనామ్‌కు చెందిన మురబ్బి లయీఖ్ ముస్తాఖ్ గారు ఇలా తెలిపారు. మృతుడు దక్షణ అమెరికాలోని దేశాలలో పర్యటించారు, ఎంటిఏను గూర్చిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల వరకు సురీనామ్‌లోనే బస చేశారు. ఆ సమయంలో వారు నాతో ఇలా అన్నారు వర్తమాన ఖలీఫాగారు ఒక లక్ష్యంతో నన్ను ఇక్కడికి వంపించారు. కావున నేను ఆ పనినే చేస్తాను. ఎలాంటి విహార కార్యక్రమాలను ఏర్పాటు చేయకండి అని అన్నారు. సమయం మొత్తం ఎంటిఏ ప్రసారాలను పరీక్షించడం, ఇళ్ళను సందర్శించడం, జమాఅత్ సభ్యులు ఎంటిఏ ద్వారా ప్రయోజనాన్ని ఎలా పొందాలి అని, నవయువకులకు ఎంటిఏ ప్రసారాల మధ్యలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించు విధానంలను నచ్చుజెప్పడంలోనే గడిపారు. వారు మరల ఇలా తెలిపారు. మృతుడు నాతో ఒకసారి ఇలా అన్నాడు. ఒక మురబ్బి నాకు ఫిర్యాదు చేశాడు. కొన్ని సార్లు మురబ్బీలు కూడ ఫిర్యాదులు చేస్తుంటారు. మమ్ములను 7 సంవత్సరాలు జామిఅలో చదివించి ఇప్పుడు మమ్ములను కార్యాలయాలలో కూర్చోబెట్టుతున్నారు అని ఇప్పుడు కూడ అలాగే ఫిర్యాదులు చేస్తుంటారు. అందుకు నేను అనగా చౌద్రీ మునీర్ గారు ఆ మురబ్బికి ఇలా సమాధానం ఇచ్చారు. ఎవరితో ఎప్పుడు ఏ పని తీసుకోవాలో వర్తమాన ఖలీఫా గారికి బాగా తెలుసు. నేను కూడ ముబల్లిఘ్ సిల్‌సిలానే. మరల ఇలా సమాధానం ఇచ్చారు. నేను కూడ మురబ్బి సిల్‌సిలానే. కాని గత 15 సంవత్సరాలుగా వర్తమాన ఖలీఫా గారి ఆదేశానుసారం నేను టెలీపోర్ట్‌లో పని చేస్తున్నాను. సుత్తే, ప్లాస్ చేతిలో ఉంటాయి. టెక్నికల్ పనులు చేస్తుంటాను. ఒకవేళ వర్తమాన ఖలీఫా గారు నన్ను వీధులలో చీపిరితో ఊడ్చుము అని ఆదేశించినా కూడ మనస్ఫూర్తిగా నేను ఆ పనిని చేయుదును. నన్ను నేను ఇసుకరేణువుగా భావించుకుంటాను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు గారు కూడ ఒకసారి ఇలా తెలిపారు. ఒకానొక సమయంలో మురబ్బీలను మనం ఇక్కడ నియమించ వలసి వస్తుంది. మన కార్యాలయాలలో సేవలందించు వారు కూడ మురబ్బీలై ఉంటారు. అంతేగాని వేరే క్లిరికల్ స్టాఫ్‌ను తీసుకోవడం జరుగదు. అందుకే ప్రతి మురబ్బీ తన నుండి ఎలాంటి సేవ తీసుకుంటున్నారనే విషయాన్ని తమ మెదడులో నుండి తీసివేయాలి. జామిఅలో చదవడం మంచిదే. ధార్మిక విజ్ఞానం వారికి లభిస్తుంది. ఆ ధార్మిక విజ్ఞానంను వారు ఉపయోగిస్తూ ఉండాలి.

గాలిబ్ ఖాన్ ఎంటిఏ స్టూడియో అమెరికాకు ఇంచార్జిగా కొనసాగుతున్నారు. వారు ఇలా తెలిపారు. ప్రతి పనిని మునీర్ సాహెబ్ గారు పూర్తి చేయుటకు ప్రయత్నించే వారు. చేసిన పనిని రికార్డ్ పొందుపర్చడం, స్టాఫ్ పనివేళలు, ప్రదేశాలను చూసి రావడం, భవనాల పరిశుభ్రత వంటి పనులను స్వయముగా పర్యవేక్షించేవారు. ఈ పనిని ఇంకా బాగా ఎలా చేయాలి? అనే మాత్రం వారు ఆలోచించేవారు. తమ తోటివారితో కూడ చాలా మృదువుగా వ్యవహరించేవారు. చాలా గొప్ప పర్యవేక్షకులు. కాని దృఢ సంకల్పం మరియు సాహసోపేతమైన స్వభావం గలవారు.

మిర్జా ముహమ్మద్ అఫ్జల్ గారు ఇలా వ్రాసారు. వారితో 56 సంవత్సరాల అనుబంధం గలదు. ఇద్దరం కలిసే అమెరికా వచ్చాము. ఖిలాఫత్ పట్ల అభిమానం గలవారు. 1974లో జైలు జీవితాన్ని కూడ గడిపారు. స్వచ్ఛత, విధేయత మనిషి నిండా ఉండేది. అభిమానంతో పనులు చేసేవారు. పని చేసే విధానం కూడ చాలా క్రమబద్ధముగా ఉండేది. ఏ పనిని అప్పగించినా చేయలేను అని చెప్పే స్వభావం వారిలో లేనేలేదు. ఎల్లప్పుడు వారిని ఖలీఫా గారికి సహాయకుడిగా నిలబడడంను చూశాము.

జఫర్ సర్వర్ గారు కూడ ఇలా తెలిపారు. అమెరికా నుండి టెలీ ఫోర్ట్ యొక్క ట్రాన్స్‌మిషన్ పని ప్రారంభమైనప్పుడు వారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహు ర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా గారికి ఇది టెక్నికల్‌తో కూడిన పని కావున ఒక ఇంజనీయర్‌ను పంపించండి అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహు తాలా గారు మీరే స్వయముగా ఇంజనీయర్ కావడానికి ప్రయత్నించండి అని సూచించారు.

అందువలన వారే స్వయముగా ఈ పనిని నేర్చుకున్నారు. అందులో నైపుణ్యాన్ని సాధించారు. చాలా గొప్పగా, నమ్మకంగా ఆ పనిని పూర్తి చేశారు. చాలా కాలం నుండి వారు గుండె జబ్బుకు గురైనప్పటికి గత 29 సంవత్సరాలుగా ఎంటిఏకు సేవలందించారు. ఇప్పుడు ఉత్తర అమెరికా, దక్షణ అమెరికా వారు వారి కారణంగానే ఎంటిఏ కార్యక్రమాలను చాలా సులువుగా చూడగల్గుతున్నారు.

లాస్ ఎంజీల్‌కు చెందిన డాక్టర్ హమీదుర్రహ్మాన్ గారు ఇలా వ్రాసారు. 1993లో లాస్ ఎంజీల్ వారి నియామకం జరిగింది. మాతో కలిసి వారు కూడ చీనోలో స్థలం తీసుకున్నారు. ఆ తరువాత వెంటనే మస్జిద్ నిర్మాణ పనులు చేపట్టారు. మృతుడు చాలా ధైర్యవంతులు, సాహసవంతులు, అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని కల్గియున్న మహొన్నతులు. చీనోకు చెందిన మేయర్‌ను కలిసి వారికి జమాఅత్‌ను పరిచయం చేయడం కోసం వారి కార్యాలయానికి వెళ్ళారు. పరిచయం చేసిన తరువాత చీనోలో మస్జిద్ నిర్మాణ పనులను గూర్చి తెలిపారు. అందుకు మేయర్ మస్జిద్ ఎట్టి పరిస్థితులలో నిర్మించవద్దు అని అన్నాడు. అంతేగాకా కోపంతో ఓవర్ మై డెడ్ బాడి అనే పదాన్ని పలికాడు. ఈ పదం వినడంతో చౌద్రీ మునీర్ గారు అసాధారణమైన విశ్వాసంతో నిలబడి ఇలా అన్నారు. మేయర్ గారు! ఈ మస్జిద్ అల్లాహ్ యొక్క ఆరాధన మందిరం. ఇది నిర్మించబడుతుంది, తప్పకుండా నిర్మించబడుతుంది అని అన్నారు. కావున అల్ హందులిల్లాహ్! అక్కడ మస్జిద్ నిర్మాణం పూర్తి గావించబడింది. ఆ తరువాత ఆ మేయర్ మస్జిద్‌కు వచ్చి క్షమాపణలు కోరాడు. ఆ తరువాత కూడ చాలా సార్లు మస్జిద్‌కు వచ్చిపోతుండేవారు. చాలా ధైర్యవంతులు.

హమాద్ సాహెబ్ మురబ్బి గారు. మునీర్ గారు వారి బంధువులు కూడ. వారు ఇలా తెలిపారు. నేను ప్రచార మైదానంలోకి వచ్చిన తొలినాళ్ళలో నాకు సమస్యలు ఎదురయ్యేవి. చాలా ప్రేమగా వారు నా సమస్యలను వినేవారు. నాకు నచ్చుజెప్పేవారు. చాలా వివేకవంతమైన హితోపదేశాలు చేసేవారు. ఫలితముగా నాకు ఎదురయ్యే సమస్యలు మరియు కష్టాలు నెమ్మది నెమ్మదిగా దూరవమైనాయి. చాలా సమస్యలలో నేను వారి సలహాలు తీసుకునేవాడిని.

మునీర్ శంష్ గారు ఎంటిఏ డైరెక్టర్ ఇలా తెలిపారు. టెలీపోర్ట్‌కు చెందిన సెటప్‌ను వారు చాలా గొప్పగా చేశారు. చౌద్రీ మునీర్ గారి ప్రత్యేకతలలో ఒక ప్రత్యేకత ఏమిటనగా వారు ప్రతి పనిని సలహాలు సంప్రదింపులతో మరియు జమాఅత్ రూపాయలను కాపాడుతూ చేసేవారు. కేవలం చాలా తప్పనిసరిగా అవసరమున్న మిష్నరీలనే కొనుగోలు చేసేవారు. వారి ప్రతి పనిలో మరియు మాటలో ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటు వంటి అమితమైన ప్రేమాభిమానాల అనుబంధం బహిర్గతమయ్యేది. వర్తమాన ఖలీఫా గారి ఆదేశాలలోని ప్రతి పదానికి అనుగుణముగా నడుచుకోవడానికి ప్రయత్నించేవారు. ఎంటిఏ టెలీఫోర్ట్‌కు డైరెక్టర్‌గా కొనసాగారు. కాని నా వలనే ఈ పని జరిగింది, నేనే ఈ పనిని చేశాను అనే భావాలను కూడ ఎన్నడు బహిర్గతం కానివ్వలేదు. ఎంతో వినయంతో పనులు చేసేవారు. పైగా విజయాన్ని ఇతరులకు ఆపాదించేవారు. ఎంతో విధేయతతో వారు తమ అంకిత స్ఫూర్తిని చెల్లించడాన్ని నేనుచూశాను. నిస్వార్థముగా వారు ఎంటిఏను అమెరికా ఖండంలో చేరవేయుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించారు. దేనినైతే వారు ఉత్తమముగా భావించేవారో అందుకు తగిన ఉత్తమమైన సలహాలు ఇచ్చేవారు. నాకు కూడ లేఖలు వ్రాసేవారు. అంతేగాని ముందుకు వచ్చి తన ప్రాధాన్యతను తెలియజేసేవారు కాదు. కేవలం వారిలో ఏ పనినైతే వర్తమాన ఖలీఫా గారు నాకు అప్పగించారో దానిని చాలా గొప్పగా పూర్తి చేయాలనే ఒక తపన మాత్రమే ఉండేది. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, సత్కరించుగాకా! వారి స్థాయిని పెంచుగాకా!.

రెండవ ప్రస్తావన గౌ॥ అబ్దుర్రహ్మాన్ కుట్టి గారిది. వీరు అలనల్లోర్ కెరళాకు చెందినవారు. కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. 16 సంవత్సరాల వయస్సులో తన మామగారైన మౌలాన ముహమ్మద్ అల్వీ గారి ద్వారా బైఅత్ చేయు భాగ్యాని పొందారు. క్రమం తప్పకుండా నమాజ్‌లు చదివేవారు, ఉపవాసాలు పాటించేవారు. జమాఅత్‌తో చాలా స్వచ్ఛత గల అనుబంధాన్ని కొనసాగించేవారు. సాధారణ స్వభావం గలవారు. వినయం మరియు పుణ్య స్వభావం గలవారు. ప్రతి పనిలో వారు ఏదో ఒక విధముగా ధార్మిక కోణంను కలిపేవారు. వారి కుమారుడు ఇలా వ్రాసారు. వారు మాకు క్రమశిక్షణ ఇచ్చునప్పుడు ధార్మిక ఆంశానికే ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ క్రమంలోనే వారు స్కూల్‌కు వెళ్ళడానికి ముందు గంట నుండి రెండు గంటల వరకు మదర్సాకు పంపించేవారు. రాత్రివేళ పడుకోవడానికి ముందు క్రమం తప్పకుండా ఖుర్‌ఆన్ షరీఫ్‌ను పారాయణం చేసేవారు.

వారి శ్రీమతి మూడు సంవత్సరాల క్రితమే మృతి చెందినది. వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమార్తేలు, నలుగురు కుమారులు ఉన్నారు. ఒక కుమారుడు శంషొద్దీన్ మాలబారి కబాబీర్‌కు ముబల్లిఘ్ ఇంచార్జ్‌గా సేవలందిస్తున్నారు. కావున జనాజలో పాల్గొనలేక పోయారు. అల్లాహ్ తాలా వారికి సహనంను, ఓర్పును ప్రసాదించుగాకా! మృతుని స్థాయిని పెంచుగాకా!, కరుణించుగాకా!, సత్కరించుగాకా!.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz